


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 270 | శుక్రవారం 09 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3


# బస్సుపై బాంబు దాడి... 33 మంది మృతి !

2లో

ఉక్రెయిన్‌పై రష్యా దాడులు తీవ్రతరం అవుతున్నాయి. తూర్పు ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్ ప్రాంతంలో రష్యా జరిపిన దాడుల్లో కనీసం 33 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 18 మంది గాయపడ్డారు. ఫ్రంట్‌లైన్ నగరమైన క్రమటోర్స్క్‌లో ప్రయాణికులతో వెళ్తున్న రెండు పౌర బస్సులపై రష్యా గ్లైడ్ బాంబులతో దాడి చేసింది. ఈ ఘటనలో 30 మంది మరణించారు. మరో 18 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. దాడి కారణంగా రెండు బస్సులతో పాటు చుట్టుపక్కల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. క్రమటోర్స్క్ కమ్యూనిటీలోని బిలెంకే గ్రామంలో రష్యా జరిపిన షెల్లింగ్‌లో మరో ముగ్గురు మరణించినట్లు డొనెట్స్క్ ప్రాంతీయ గవర్నర్ వాదిమ్ ఫిలాష్కిన్ వెల్లడించారు.ప్రయాణికులతో వెళ్తున్న బస్సులనే రష్యా లక్ష్యంగా చేసుకుందని ఫిలాష్కిన్ ఆరోపించారు. వీలైనంత ఎక్కువ మంది పౌరులను హతమార్చడమే లక్ష్యంగా దాడి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రాసిక్యూటర్లు విడుదల చేసిన చిత్రాల్లో పేలిపోయి కాలిపోయిన బస్సు అవశేషాలు, రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న శిథిలాలు, బాధితుల దృశ్యాలు కనిపించాయి. ఘటన అనంతరం తూర్పు ప్రాంతంలో ఉన్న




# రైతులకు బేడీలా?

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

- జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
- ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు 2లో
- రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు. "కళ్ల ముందే ఎండుతున్న



# ఏపీ పోర్టుల అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

- కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీలో సముద్ర ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు సహకరించాలని విజ్ఞప్తి
- మూలపేట, దుగరాజపట్నం పోర్టుల అభివృద్ధిపై కీలక చర్చ 2లో
- పోర్టుల అనుబంధ రంగాలతో ఉపాధి కల్పన పెరుగుతుందని వివరణ

## మంత్రి సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో సముద్ర ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను విస్తరించేందుకు, పోర్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రంలోని పోర్టుల అభివృద్ధి, శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టులో కొత్తగా టెర్మినల్ ఏర్పాటు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటు వంటి కీలక అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న సుదీర్ఘ తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ, పోర్టుల ఆధారంగా పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చంద్రబాబు కేంద్రమంత్రికి వివరించారు.ఇప్పటికే నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదిత పోర్టులకు అనుసంధానంగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్, మెరైన్ ఇంజినీరింగ్ వంటి రంగాలను అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావడంతో పాటు,

# బీసీలే మా వెన్నెముక..

## వారి రిజర్వేషన్లలో రాజీ లేదు

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్న లోకేశ్ 2లో

రేపు సుప్రీంకోర్టు నుంచి కీలక తీర్పును ఆశిస్తున్నామని వ్యాఖ్య

స్థానిక ఎన్నికల తర్వాతే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టీకరణ



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళతామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉటంకిస్తూ ఈ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్

# నింగికెగిసిన నట-శిఖరం

## బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో కన్నుమూత



- గోవాలోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలింపు
- తెల్లవారుజామున 5:20 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడి
- మూడు జాతీయ అవార్డులు, పలు ఫిలింఫేర్ పురస్కారాలు అందుకున్న నానా
- 'నటసామ్రాట్' చిత్రానికి ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డు 2లో

భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది.

# కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ఆడుకుంటోంది



గంజాయి నిర్మూలన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీసిన శ్యామల

టీవీ షోలపై కాకుండా గంజాయిపై దృష్టి పెట్టాలని హోంమంత్రికి హితవు

రాష్ట్రంలో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని ఆరోపణ 2లో




- మరోసారి తెరపైకి సామాజిక సమీకరణాలు.. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహానికి పదును
- ఐదు ఎమ్మెల్సీ స్థానాల అనేక మంది గురి.. నేతల్లో పెరుగుతున్న ఆశలు 2లో
- ఎన్నికల ద్వారా భర్తీ అయ్యే రెండు స్థానాలకు సత్తా చాటిన నేతలకే ఛాన్స్?
- గవర్నర్ కోటాలో మూడు స్థానాలు.. తెలంగాణ ఉద్యమ నేపథ్యానికి ప్రాధాన్యం?

తెలంగాణలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ మరోసారి రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం ఐదు స్థానాలు ఖాళీ కానున్న నేపథ్యంలో, ఆయా స్థానాలను ఎవరికి కేటాయించాలన్న అంశంపై అధికార కాంగ్రెస్‌లో చర్చ మొదలైంది. ఐదు స్థానాల్లో రెండు స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ఉండగా.. మరో మూడు స్థానాలు గవర్నర్ కోటాలో నామినేట్ పద్ధతిలో భర్తీ కానున్నాయి. దీంతో పార్టీ కోసం పనిచేసిన నేతలతో పాటు వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే అంశం కూడా కీలకంగా మారనుంది. ఎమ్మెల్సీ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ సందర్భాల్లో పదవులు ఆశించిన నేతలకు ఇప్పటివరకు అవకాశం దక్కని పరిస్థితిలో.. తాజా ఖాళీలు ఆశావహుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసిన నేతలు, ఎన్నికల సమయంలో పార్టీ కోసం వ్యయ, ప్రయాసలకు ఓర్చి పనిచేసిన నాయకులు తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ద్వారా భర్తీ అయ్యే రెండు ఎమ్మెల్సీ స్థానాల విషయంలో పార్టీ వ్యూహం భిన్నంగా ఉండే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ప్రత్యక్ష ఎన్నికల ప్రక్రియలో పోటీ చేసి రాజకీయంగా తమ సత్తా చాటగలిగే నాయకులకు ఈ స్థానాల్లో అవకాశం కల్పించే అంశాన్ని కాంగ్రెస్ నాయకత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం.అయితే, ఈ స్థానాల కోసం పోటీ పడుతున్న ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, పార్టీ అధిష్ఠానం ఎలాంటి సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. గవర్నర్ కోటాలో భర్తీ కానున్న మూడు స్థానాల విషయంలో సామాజిక, ప్రాంతీయ

# ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ..

## రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

- ప్రధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ 2లో
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రతిపాదన
- 2027 గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- రాష్ట్రంలో వర్షాభావం, వ్యవసాయ సంక్షోభంపై ప్రధానికి వివరణ
- విశాఖ మెట్రో, అమరావతి ఓఆర్ఆర్‌కు సహకారం కోరిన సీఎం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై ప్రధానితో చర్చించారు.



# గవర్నర్ కోటా పై వాటాల పంచాయతీ

సమీకరణాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆలోచన ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంతో అనుబంధం ఉన్నవారు, ఉద్యమ కాలం నుంచి ప్రజా జీవితంలో కొనసాగుతున్నవారికి ప్రాతినిధ్యం కల్పించే అంశం పరిశీలనలో ఉన్నట్లు-, ఆ సామాజిక సమీకరణాలతోనే అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వివిధ స్థాయిల్లో పనిచేసిన పలువురు నేతలు.. రాష్ట్ర ఏర్పాటు- తర్వాత కూడా తమకు తగిన రాజకీయ గుర్తింపు దక్కలేదన్న అభిప్రాయంతో అనేక మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ కోటా పదవులను అలాంటి వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది.

**బలహీన వర్గాలకే అవకాశం.. కొండా లక్ష్మణ్ బాపూజీ కుంబానికి ఓ సీటు?** ఈ ఏడాది నవంబర్‌లో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీ కానున్నాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో ఊహించని స్థాయిలో పోటీ నెలకొంది. ఇటీవలే ప్రకటించిన పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు రెండింటినీ రెడ్డి సామాజికవర్గానికే కేటాయించడంపై సోషల్ మీడియా వేదికగా, పార్టీ శ్రేణుల్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అందుకే సామాజిక సమీకరణాలను దారిలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలోని స్థానాలను పూర్తిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయించే వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ నామినేషన్లలో తెలంగాణ ఉద్యమకారులకు, త్యాగాలు చేసిన కుటుంబాలకు ప్రాధ్యానమివ్వాలనే నిర్ణయం పార్టీలో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ తొలితరం ఉద్యమ నేత, ఆత్మగౌరవ ప్రతీక అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి గవర్నర్ కోటాలో ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించే ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన బాపూజీ కుటుంబానికి, వారి కుమార్తెకు ఈ అవకాశం కల్పించడం ద్వారా అటు- ఉద్యమకారులను గౌరవించినట్లవుతుందని, ఇటు కీలకమైన బీసీ ఓటు బ్యాంకుకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మూడు స్థానాల భర్తీతో పార్టీలోని అసంతృప్తిని చల్లార్చడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా సామాజిక ప్రాతిపదికను సిద్ధం చేసుకోవాలని అధిష్ఠానం యోచిస్తోంది. పద్మశాలి, గౌడ, ముదిరాజ్ లేదా ఎస్సీ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్ నేతలు, కేడర్లో పట్టు-న్న ఉద్యమకారుల పేర్లను నివేదికల రూపంలో సేకరిస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఓపెన్ కేటగిరీకి ప్రాధాన్యత లభించడంతో, ఈ నోటిఫికేషన్లో అణగారిన వర్గాలకే పెద్దపీట వేయకపోతే సామాజిక న్యాయం నినాదానికి విఘాతం కలుగుతుందనే అభిప్రాయం పార్టీ అగ్రనేతల్లోనూ నెలకొంది. గవర్నర్ కోటా నామినేషన్ల చట్టబద్ధత, నియామకాల ప్రక్రియపై గతంలో కోర్టు కేసులు నడవడం, సుప్రీంకోర్టు పరిణామాలు కూడా ఈ నామినేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. న్యాయపరమైన అంశాలను అధిగమించి, రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి కళలు, సామాజిక సేవ, సాహిత్యం లేదా ప్రజా సేవలో అనుభవం ఉన్న బీసీ, ఎస్సీ నేపథ్యమున్న నాయకుల పేర్లను గవర్నర్ ఆమోదానికి సిఫార్సు చేయాలని మంత్రివర్గం సన్నాహాలు చేస్తోంది.

బీసీలు, ఉద్యమకారులు, మహిళల్లో సానుకూలత లక్ష్యంగా..వచ్చే నెలలో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై అధికార కాంగ్రెస్‌లో కసరత్తు ఊపందుకుంది. ఇప్పటికే పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల సభలో ప్రకటించగా.. తాజాగా తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్రవాణి పేరు పరిశీలనలోకి వచ్చినట్లు- సమాచారం. ఈ విషయంపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు-

తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆ నిర్ణయానికి కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం అవసరమని కూడా ఆయన స్పష్టం చేసినట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పవిత్రవాణి పేరు తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన పద్మశాలి సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో.. ఉద్యమ నేపథ్యం, సామాజిక సమీకరణం రెండింటినీ కలిపే అవకాశం పవిత్రవాణి ఎంపిక ద్వారా లభిస్తుందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన నాయకులు, వారి కుటుంబాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలనే అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనూ ప్రస్తావించింది. ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించడం కూడా ఈ నేపథ్యంలో ప్రస్తావనకు వస్తోంది. 2026 ఏప్రిల్‌లో గవర్నర్ ఆయనతో పాటు- మహ్మద్ అజారుద్దీన్ నియామకాలకు ఆమోదం తెలిపారు. ఇదే క్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కుటు-ంబానికి ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని రాజకీయంగా ప్రదర్శించవచ్చనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.

**పరిశీలనలో ఉన్న నాయకుల పేర్లు ఇవే** గతంలో ఎస్సీల నుంచి మాల సామాజిక వర్గానికి చెందిన అద్దంకి దయాకర్‌కు అవకాశం దక్కగా.. ఈసారి ఎస్సీ మాదిగ సామాజికవర్గం నుంచి ఒకరికి బెర్త్ ఖాయం అయినట్లు తెలుస్తోంది. మరో పదవి ఓసీల నుంచి బ్రాహ్మణవర్గానికి కేటాయించనున్నట్లు సమాచారం. ఎస్సీ మాదిగ సామాజికవర్గం నుంచి చాలా మంది పేర్లు వినిపిస్తున్నా.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామి.. దశాబ్దాల రాజకీయ అనుభవం..

రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన సీనియర్ నేత డా. ఏ. చంద్రశేఖర్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. ఆయనతోపాటు దొమ్మాట సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే సంపత్, గజ్జెల కాంతం, దేవని సతీశ్ లాంటి వారి పేర్లు వినిపిస్తున్నా.. వీరందరితో పోలిస్తే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అయ్యే అవకాశాలు చంద్రశేఖర్‌కు మెండుగా ఉన్నాయి. ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పనితీరుపై, ముఖ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ- ఎన్నికల ఫలితాలు, ఆస్తుల వివాదాలు, సెటిల్‌మెంట్ల ఆరోపణల నేపథ్యంలో సొంత పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, గజ్జెల కాంతం గతంలో పార్టీ అధినేతలపై చేసిన వ్యక్తిగత విమర్శలు, క్రమశిక్షణా సంఘం నోటీసుల అంశాలు చర్చకు దారితిస్తున్నాయి. ఉద్యమ సమయంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించి ఇప్పుడు పార్టీలో చేరి ఎమ్మెల్సీ పదవి కోరడంపై విమర్శలు వస్తున్నాయి. ఎస్సీ మాదిగ సామాజికవర్గం నుంచి రేసులో ఉన్న వారి నేపథ్యం బాగలేకపోవడంతో ఇటు- సీఎం, టీ-పీసీసీ, అటు- ఏఐసీసీ చంద్రశేఖర్ అభ్యర్థిత్వం వైపే మొగ్గు చూపే చాన్స్ ఉంది. ఎందుకంటే ఐదు సార్లు ఎమ్మెల్యేగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా..

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన సీనియర్ రాజకీయ నాయకుడిగా ఆయనకు పేరుంది. మరోవైపు బీసీల్లో పద్మశాలి సామాజికవర్గం నుంచి ఈరవత్రి అనిల్, పున్నా కైలాష్ నేత, సంగిశెట్టి జగదీశ్ పేర్లు పరిశీలనలో ఉండగా, ఓసీ సామాజికవర్గం నుంచి ఈసారి బ్రాహ్మణ కోటాలో హర్కర వేణుగోపాల్, మల్లాది పవన్ వీరిద్దరి పేర్లు వినిపిస్తున్నాయి. దసరా, దీపావళి తర్వాత గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను హైకమాండ్ ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పలువురు ఆశావహులు ఢిల్లీలో మకాం వేసి పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌ను కలిసేందుకు ప్రయత్నిస్తున్నారు. వచ్చే నెల మొదటి వారం వరకు ఈ ఉత్కంఠ కొనసాగే అవకాశం ఉంది.

# ఏపీ పోర్టుల అభివృద్ధికి కేంద్రం సహకరించాలి:

యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా, శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు అభివృద్ధి ఉత్తరాంధ్ర రూపురేఖలను మారుస్తుందని, ఈ ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందువల్ల మూలపేట పోర్టుకు అవసరమైన టెర్మినల్, ఇతర మౌలిక వసతుల కల్పనలో కేంద్రం చొరవ చూపి, అవసరమైన సహాయాన్ని అందించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# బీసీలే మా వెన్నెముక.. వారి రిజర్వేషన్లలో రాజీ లేదు

లీవ్ పిటిషన్ దాఖలు చేసింది.ఈ నేపథ్యంలో లోకేశ్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక. వారి ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు" అని అన్నారు. రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. సుప్రీంకోర్టు నుంచి శుక్రవారం (రేపు) కీలక నిర్ణయం వెలువడవచ్చని ఆశిస్తున్నామని, తీర్పు రాగానే అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాతే కార్పొరేషన్ చైర్మన్ల వంటి నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలకు రిజర్వేషన్ల రొటేషన్ తప్పనిసరిగా చేయాల్సి ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ఆడుకుంటోంది

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, రాష్ట్రంలో మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఎన్నికల సమయంలో గంజాయిని సమూలంగా నిర్మూలిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని శ్యామల అన్నారు. "హోంమంత్రి వంగలపూడి అనితకు టీవీ షోల టీఆర్పీలపై ఉన్న శ్రద్ధ గంజాయి కేసులను అరికట్టడంపై లేదు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గంజాయి లేకుండా చేస్తానన్న ఆమె సవాల్ ఏమైంది?" అని ఎద్దేవా చేశారు. కూటమి నేతలు ఆడుతున్నది యువత భవిష్యత్తును నాశనం చేసే 'టాక్సిక్ గేమ్' అని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో గంజాయి, లిక్విడ్ గంజాయి, ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని శ్యామల అన్నారు. ఇటీవల అనకాపల్లిలో రూ.3 కోట్ల విలువైన గంజాయి, అల్లూరి జిల్లాలో రూ.1.34 కోట్ల విలువైన లిక్విడ్ గంజాయి పట్టుబడటమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో పోలీసుల కారులోనే గంజాయి దొరకడం సిగ్గుచేటని విమర్శించారు. 'ఈగల్' వెబ్‌సైట్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో వేల కేసులు నమోదు చేసి, 6 లక్షల కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్నారని... అలాంటప్పుడు గంజాయే లేదని ఎలా ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వాన్ని ఆమె నిలదీశారు. ఆపరేషన్ చైతన్య, గరుడ వంటి కార్యక్రమాలు విఫలమయ్యాయని, ప్రభుత్వం మాటలు చెప్పడం మాని చేతల్లో చూపించాలని హితవు పలికారు.

# రైతులకు బేడీలా?

పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు."ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నింగికెగిసిన నటశిఖరం

1978లో 'గమన్' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పరిందా', 'అబ్ తక్ ఛప్పన్', 'యశ్వంత్', 'వజూద్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత 'శక్తి: ది పవర్', 'అపహరణ్', 'టాక్సీ నెం 9211' వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది.ఒకవైపు సీరియస్ పాత్రలతో అలరిస్తూనే, మరోవైపు కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. 'వెల్కమ్' (2007), 'వెల్కమ్ బ్యాక్' (2015) చిత్రాలలో ఆయన పోషించిన 'ఉదయ్ శెట్టి' పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 'రాజ్‌నీతి' చిత్రంలో ఆయన నటనకు ఫిలింఫేర్ అవార్డుకు నామినేట్ అయ్యారు. తన అద్భుత నట ప్రస్థానంలో మూడు జాతీయ అవార్డులను అందుకున్నారు. 2016లో మరాఠీ చిత్రం 'నటసామ్రాట్'లో ప్రదర్శించిన అసమాన నటనకు గాను ఆయన ఫిలింఫేర్ ఉత్తమ నటుడి పురస్కారాన్ని గెలుచుకున్నారు. నటుడిగానే కాకుండా 'యశ్వంత్', 'వజూద్', 'ఆంచ్' వంటి చిత్రాల్లో నేపథ్య గాయకుడిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. నానా పటేకర్ మృతితో భారతీయ సినిమా ఓ గొప్ప నటుడిని కోల్పోయిందని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# బస్సుపై బాంబు దాడి..

ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఫిలాష్కిన్ సూచించారు. క్రమటోర్స్క్, సమీపంలోని స్లోవ్యాన్స్క్‌లో భద్రతా పరిస్థితులు మరింత దిగజారడంతో అన్ని ప్రజా రవాణా సేవలను నిలిపివేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణికులు, డ్రైవర్ల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి ఉండకూడదని ఆయన పేర్కొన్నారు.క్రమటోర్స్క్, స్లోవ్యాన్స్క్ ప్రాంతాలు రష్యా ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నిస్తున్న డాన్‌బాస్ ప్రాంతంలోని కీలక ప్రాంతాల్లో ఉన్నాయి. ఉక్రెయిన్ పారిశ్రామిక ప్రాంతమైన డాన్‌బాస్‌పై పూర్తిస్థాయి నియంత్రణ సాధించాలన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ లక్ష్యంలో భాగంగా ఈ ప్రాంతాలకు ప్రాధాన్యం ఉంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి క్రమటోర్స్క్ ఉక్రెయిన్ సైన్యానికి లాజిస్టిక్స్, సరఫరా కేంద్రంగా వ్యవహరించింది. అయితే రష్యా బలగాలు తూర్పు దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ నగరంపై దాదాపు ప్రతిరోజూ దాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా గ్లైడ్ బాంబులను క్రమటోర్స్క్, స్లోవ్యాన్స్క్‌పై ప్రయోగిస్తున్నారు. ఈ బాంబులకు ప్రత్యేక రెక్కల వంటి భాగాలను అమర్చడం వల్ల అవి సాధారణ బాంబుల మాదిరిగా నేరుగా కిందపడకుండా కొంత దూరం గ్లైడ్ అవుతూ లక్ష్యాన్ని చేరుకుంటాయి. ఆగస్టు చివర్లో ఒక్క రోజే క్రమటోర్స్క్‌పై తొమ్మిది వరకు గ్లైడ్ బాంబులు ప్రయోగించినట్లు స్థానిక అధికారులు తెలిపారు.క్రమటోర్స్క్ నగర మండలి ఈ దాడిని పౌరులపై జరిగిన తీవ్రమైన నేరంగా అభివర్ణించింది. అక్కడ ఎలాంటి సైనిక లక్ష్యాలు లేవని, అయినప్పటికీ రష్యా బలగాలు పౌరులు ఉన్న ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని ఆరోపించింది. ఈ దాడిపై రష్యా నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన వెలువడలేదు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ స్పందిస్తూ.. ఈ దాడికి ప్రతిస్పందన తప్పదని పేర్కొన్నారు. డాన్‌బాస్‌లోని జీవనాన్ని పూర్తిగా నాశనం చేయాలని రష్యా ప్రయత్నిస్తోందని ఆరోపించిన ఆయన.. అంతర్జాతీయ సమాజం దీనిపై స్పందించాలని కోరారు. ఇదిలా ఉండగా.. కీవ్‌కు తూర్పున ఉన్న ప్రిలుకీ పట్టణంలో బుధవారం రష్యా ఖ్-101 క్షిపణితో ఐదు అంతస్తుల నివాస భవనంపై దాడి చేసిన ఘటనలో మృతుల సంఖ్య 22కు చేరింది. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నారు. వారిలో ముగ్గురు కేవలం ఏడాది వయసున్న పిల్లలేనని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో మరో 54 మంది గాయపడగా.. వారిలో ఏడుగురు చిన్నారులు ఉన్నారు. భవనంలో సహాయక చర్యలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై బ్రిటన్ విదేశాంగ మంత్రి ఎడ్ మిలిబాండ్ తీవ్రంగా స్పందించారు. కీవ్‌లో జెలెన్స్కీని కలిసిన ఆయన.. ప్రిలుకీ దాడి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉద్దేశాలను, యుద్ధ వ్యూహాన్ని చూపిస్తోందని పేర్కొన్నారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించనున్నట్లు ప్రకటించారు. రష్యా యుద్ధ యంత్రాంగం, షాడో ఫ్లీట్, చమురు సంస్థలు, క్రిప్టో, యుద్ధానికి నిధులు సమకూర్చే వ్యవస్థలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉక్రెయిన్‌కు తమ మద్దతు కొనసాగుతుందని జెలెన్స్కీకి హామీ ఇచ్చారు. మరోవైపు రష్యా దాడులు రాజధాని కీవ్‌పైనా కొనసాగుతున్నాయి.

# బీజేపీవ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

## సర్ ప్రక్రియతో ఆ కుట్రకు తెరతీసారు

## అభిజీత్ దీప్కే, ధ్రువ్ రాఠీ, ప్రకాశ్ రాజ్

## సీఈసీ రాజీనామాకు పలువురు డిమాండ్

## పీపుల్స్ ట్రైబ్యునల్ పేరుతో భారీ నిరసన

## కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కొద్ది రోజులుగా ఈ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీలు సహా కాక్రోచ్ జనతా పార్టీ, ఇతర పౌర సమాజ సంఘాలు నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసే వర్గాల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడానికే ఈ సర్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ, ఇతర పౌర సమాజ ప్రతినిధులతో కలిసి బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో 'పీపుల్స్ ట్రైబ్యునల్' పేరిట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిజీత్ దీప్కే సహా ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, నటుడు, కార్యకర్త అయిన ప్రకాశ్ రాజ్- ఎన్నికల సంఘం తీరుపై విరుచుకుపడ్డారు. సర్ ప్రక్రియను తీవ్రంగా విమర్శించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు తాము బతికే ఉన్నాయని చూయించేందుకు ఈ కార్యక్రమానికి వచ్చారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే వారిలో కొందరిని వేదికపైకి తీసుకొచ్చి 'వారు భౌతికంగా చనిపోలేదు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం చనిపోతోంది.' అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లు, ఇంకా ఒక్క కర్ణాటకలోనే దాదాపు కోటి ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఓట్లను తొలగించి, దొంగిలించి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. ప్రధాని, ఎన్నికల సంఘం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని అన్నారు. మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల సంఘం అధికారులు ఓట్లు తొలగిస్తున్నారని విమర్శలు చేశారు. ఇదే సమయంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని అడ్డుకోవాలని దీప్కే పిలుపునిచ్చారు. ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ మాట్లాడుతూ- తాను ఏ రాజకీయ పార్టీ తరఫున ఈ కార్యక్రమానికి రాలేదని, కేవలం సాధారణ పౌరుడిగా పాల్గొన్నట్లు తెలిపారు. అలానే ఓట్ల చోరీ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన సమస్య కాదని, ప్రతి పౌరుడికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పూర్తిగా లోపించాయని, ఓటరు జాబితా నుంచి పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, కొత్తగా చేర్చడం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఆదేశించే వరకు బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాల్ని ఎన్నికల సంఘం ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బంగాల్‌లోనూ ఎన్నికలకు ముందు సుమారు 70 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించి, ఫలితాల తర్వాత మళ్లీ చేర్చారని ధ్రువ్ రాఠీ ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. నటుడు, కార్యకర్త ప్రకాశ్ రాజ్ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు కేవలం ఓటు హక్కుపై దాడి మాత్రమే కాదని, ఇది దేశ ప్రజల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. 'మా పోరాటం కేవలం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతోనే ఆగిపోదు. ఒక వ్యక్తి స్థానంలో మరో వ్యక్తి వచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. ఈ సర్ ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలి.' అని ప్రకాశ్ రాజ్ డిమాండ్ చేశారు. గిరిజనులు, ముస్లింలు, పేదలు, ఇతర మైనారిటీ వర్గాల ఓటర్లనే లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక నిరసనకారులు తమ ఆందోళనలను శాంతియుతంగా కొనసాగించాలని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు వారి తరఫున తాము పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# క్షమాగుణం వల్లే దేశంలో పెరుగుతున్న నేరాలు

మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

# ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ.. రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కష్టాలు తీరతాయని, ఈ బృహత్తర ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి సారించాలని చంద్రబాబు కీలక ప్రతిపాదన చేశారు.

ప్రధానితో జరిగిన చర్చల్లో భాగంగా, గోదావరి-కావేరి నదుల అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు సస్యశ్యామలమవుతాయని సీఎం వివరించారు. గతంలో ఎన్డీఏ హయాంలోనే రహదారుల నెట్వర్క్, పవర్ గ్రిడ్ వంటివి సాధ్యమయ్యాయని, అదే స్ఫూర్తితో నదుల అనుసంధానం ద్వారా దేశంలో "వాటర్ గ్రిడ్" ఏర్పాటు చేయాలని సూచించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని, ఈ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ, ఆర్థిక పరిస్థితులను కూడా చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే, మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు వంటి కార్యక్రమాల గురించి తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర సహకారం అందించాలని సీఎం కోరారు. ముఖ్యంగా, రాజధాని అమరావతిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టే "స్వర్ణాంధ్ర - 2047" విజన్ గురించి కూడా ప్రధానికి వివరించారు. అంతకుముందు, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నందుకు మోదీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధత, దూరదృష్టితో దేశాన్ని ప్రపంచ శక్తిగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

# స్థలాలు లేని లబ్ధిదారులు అందరికి ఇళ్లస్థలాలు

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8 నంది పత్రిక,** ఆళ్లగడ్డ నియోజక వర్గంలో ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇల్లాస్తాలు ఇస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం తమ నివాస కార్యాలయంలో ఆళ్లగడ్డ తాలూకాలోని 6 మండలాల ఎం ఆర్ ఒ లతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు లేక ప్రజలు ఇబ్బంది పడకూడదన్నారు. శుక్రవారం నుండి ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. స్థలాలు లేని నిజమైన లబ్ధిదారులు ఎవరైతే ఉంటారో వారికి ఖచ్చితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు. ఆదిశగా అధికారులు ఖచ్చితమైన పరిశీలనతో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ఎమ్మార్వో లు తదితపులు పాల్గొన్నారు.



# వన్యప్రాణుల సంరక్షణ పై ప్రజలకు అటవీ శాఖ అవగాహన





**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 8:** వన్యప్రాణుల సంరక్షణను దృష్టిలో ఉంచుకొని అటవీశాఖ అధికారులు పనిచేస్తున్నారని నంద్యాల ప్రాజెక్టు టైగర్ డిడి డాక్టర్ సి చైతన్యకుమార్ రెడ్డి పేర్కొన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా అటవీ ప్రాంతానికి సమీపంలోనున్న గ్రామాలలో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో డిడి చైతన్య కుమార్ రెడ్డి ప్రత్యక్షంగా మమేకమయ్యారు. వన్యప్రాణుల సంరక్షణను బలోపేతం చేయడానికి వన్యప్రాణుల చట్టం 1972 ను కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిందని దీని ప్రకారం వన్యప్రాణులను వేటాడటం, వాటి చర్మం లేదా భాగాలను అక్రమంగా రవాణా చేయడం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కింద నంద్యాల రేంజ్ పరిధిలోని కడమల కాలువ, బండి ఆత్మకూరు రేంజ్ లోని గాలి చెన్నయ్యపాలెం, నారాయణపురం గ్రామాల్లో ప్రజలకు అటవీ వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు గ్రామస్తులతో సమావేశమై అటవీ సంపాద పరిరక్షణ వన్యప్రాణుల సంరక్షణ వన్యప్రాణి నేరాల నివారణ సహజవాసాల రక్షణ అక్రమ వేట ఇతర వన్యప్రాణి నేరాలను అరికట్టడం మానవ వణ్యప్రాణి సహజీవనం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణలో అటవీ సమీప గ్రామాల ప్రజల సహకారం భాగస్వామి మద్యంతో కీలకమని అధికారులు ప్రజలకు వివరించారు అడవులు మరియు వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటం తో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరులను పరిరక్షించవచ్చని తెలిపారు. అంతరించిపోతున్న అడవి జంతువులు పక్షులు, వృక్షజాలం యొక్క ప్రాధాన్యతను వివరించడం అడవులను నరికివేతను తగ్గించి వన్యప్రాణుల సహజ ఆవాసాలను కాపాడటం భూమి పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేందుకు ప్రతి జీవి ఎంత ముఖ్యమో అన్న విషయాలపై అవగాహన కల్పించారు. అటవీ సంరక్షణ కేవలం అటవీ ప్రాంతాలకే పరిమితం చేయకుండా అటవీ సమీప గ్రామాల ప్రజలను భాగస్వామ్యులుగా చేసుకొని ప్రజల భాగస్వామ్యంతో అటవీ వన్యప్రాణి సంరక్షణ దిశగా అటవీశాఖ నిరంతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. యువకులకు వాలీబాల్ పోటీలలో నిర్వహించి వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేశారు. అడవుల ప్రాముఖ్యత గురించి పాఠశాలల్లో వ్యాసరచన వకృతపు పోటీలను నిర్వహించి విజేతరైన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వన్యప్రాణులను కాపాడే విషయంలో ప్రజలందరి చేత అటవీశాఖ అధికారులు ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల అడవి డివిజన్ కు చెందిన రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## సింగవరం గ్రామంలో అటవీ శాఖ ఉచిత పశువైద్య శిబిరం



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 8:** వన్యప్రాణుల 72వ వారోత్సవాల సందర్భంగా బండి ఆత్మకూరు అటవీ రేంజి పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నంద్యాల ప్రాజెక్టు టైగర్ ఉపసంచాలకులు చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పార్లపల్లె పశు వైద్య సహాయ శస్త్ర వైద్యుల సహకారంతో బండి ఆత్మకూరు అటవీ సిబ్బంది సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. పశువుల ఆరోగ్య సంరక్షణ వ్యాధుల నివారణ పోషకాహారం పరిశుభ్రత సకాలంలో పశు వైద్య సేవలు పొందడం వంటి అంశాలపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి నాసిర్ ఝా మాట్లాడుతూ అడవులు వన్యప్రానుల సంరక్షణ, సహజ ఆవాసాల పరిరక్షణ ,ప్రజలు ,వన్యప్రాణుల మధ్య సామరస్య పూర్వక సహజీవనం యొక్క ప్రాముఖ్యత లను గురించి వివరించారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాల్లో పశువులను కాపాడటం మానవ వన్య ప్రాణి సంరక్షణ అవకాశాలను తగ్గించడంలో సహజీవనాన్ని ప్రోత్సహించడంలో కీలకమని పేర్కొన్నారు. గ్రామస్తులకు పశు వైద్య సహాయం అందించడం ద్వారా సమాజ సంక్షేమంతో పాటు వన్యప్రాణి సంరక్షణ లక్ష్యాలకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. సమాజ భాగస్వామ్యంతో సంరక్షణ కార్యక్రమాలను బలోపేతం చేయడం అటవీ ప్రాంత సమీప గ్రామాలలో సంరక్షణ పై అవగాహన పెంపొందించడం పట్ల అటవీశాఖ నిబద్ధతకు ఈ శిబిరం నిదర్శనమని రేంజర్ పేర్కొన్నారు. పశు వైద్య శిబిరం అనంతరం పశుపోషకులకు అవసరమైన మందులను రేంజర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు రేంజర్ నాసిర్ ఝా తోపాటు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, బీట్ ఆఫీసర్ ఫక్రుద్దీన్, పశువైద్యాధికారి జోష్న, అటవీ సిబ్బంది సింగవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపులో పారదర్శకత..!

### లక్కీడ్రా ద్వారా 27 దుకాణాలకు లైసెన్సుల కేటాయింపు



**కడప, బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పేర్కొన్నారు. 202627 ఎక్సైజ్ పాలసీ కింద ఏ4 మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపులో భాగంగా గురువారం కడప కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో జేసీ డా. నిధిమీనా సమక్షంలో లక్కీ డ్రా (డ్రాల్ఫ్ లాట్స్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా నోటిఫై చేసిన మొత్తం 60 మద్యం దుకాణాలకు లైసెన్సుల కేటాయింపు కోసం చేపట్టిన ప్రక్రియలో భాగంగా, గురువారం నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా 27 దుకాణాలకు లైసెన్సుల కేటాయింపు విజయవంతంగా పూర్తయిందని జేసీ తెలిపారు. నిబంధనల ప్రకారం, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రమేష్, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



# రాహుల్, ప్రియాంక అరెస్టులు అప్రజాస్వామికం





**ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదు**

**నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా**

**డోన్ - నంది పత్రిక అక్టోబర్ 8** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా నంద్యాల పార్లమెంట్ పరిధిలోని పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, డోన్ అసెంబ్లీ ఇన్‌చార్జి అడ్వకేట్ డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యుడు, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి, పాణ్యం అసెంబ్లీ ఇన్‌చార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్ హాజరై మాట్లాడారు. ఓట్ల తొలగింపు, ఎస్ఐఆర్ (ా×=) అంశాలపై ప్రశ్నించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రజల హక్కు అని అన్నారు.ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళలను సైతం పట్టించుకోకుండా అరెస్టు చేయడం దారుణమని పేర్కొన్నారు. ప్రతిపక్షం గొంతును అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఓట్ల తొలగింపు ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని, ఓటర్ల జాబితాలో జరిగిన మార్పులపై సమగ్ర విచారణ చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన చిత్రపటాలను దహనం చేసి కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, ఆళ్లగడ్డ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బరగొడ్ల హుస్సేన్ భాష, నందికొట్కూరు ఇన్‌చార్జి తేనె నాగరాజు, శ్రీశైలం ఇన్‌చార్జి షేక్ ఇస్మాయిల్, బనగానపల్లి ఇన్‌చార్జి బాల పుల్లయ్య, కోడుమూరు ఇన్‌చార్జి అనంతరత్నం, పాణ్యం అసెంబ్లీ 16వ వార్డు ఇన్‌చార్జి రాయలసీమ రజాక్ వలి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగలింగం, డీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంజీవ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మౌలానా ఖతీబ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బోయ రమణ, బీసీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ మద్దిలేటి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు. డోన్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు దీవన్న, వీరభద్రుడు, కృష్ణ, రామాంజనేయులు, బేతంచర్ల మండల అధ్యక్షుడు ధోని రామాంజనేయులు, బేతంచర్ల పట్టణ అధ్యక్షుడు షా షా వలి, ప్యాపిలి మండల అధ్యక్షుడు మహేంద్ర నాయుడు, డీసీసీ కార్యదర్శులు పి. శివరాం, సి. నాగరాజు, మల్లికార్జున, సోషల్ మీడియా కన్వీనర్ మధు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు...!



**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప బ్యూరో చీఫ్ క్టోబర్ 8 నంది పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల ఏర్పాట్లను, సన్నద్ధతలను పకడ్బందీగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లపై ఇప్పటికే దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు.అమరావతిలోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ గురువారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కడప కలెక్టరేట్‌లోని బోర్డు సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్లు, అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది సమీకరణ, ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న చర్యలపై అనీల్ చంద్ర పునేఠ సమీక్షించారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను దశలవారీగా సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అదనపు సిబ్బందిని కూడా సమకూర్చుకోవాల్సి ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో మల్లికార్జునుడు, ఆర్డీవో మురళీ, జడ్పీ సీఈఓ సుబ్రహ్మణ్యం, డీపీఓ రామచంద్ర, నగర పాలక సంస్థ కమిషనర్ భవానీప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాల వల్ల కాలువల్లో మురుగునీరు నిలవకుండా చెత్తచెదారం తొలగిస్తున్నాం.

### కమిషనర్ ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలో ఎక్కడా మురుగు నీరు నిలిచి అపరిశుభ్రత నెలకొనకుండా డ్రైనేజి కాలువల్లో చెత్తా చెదారం లేకుండా తొలగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. నగరంలోని నారాయణ పురం వద్ద డ్రైనేజి కాలువలో చెత్తచెదారం పేరుకుపోవడంతో మురుగునీరు ఎక్కువగా ఆగిపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని ప్రజల నుండి పిర్యాదులు అందాయని తెలిపారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా గురువారం నగరంలో సిల్ట్ తొలగింపు పనులు చెపట్టారని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో నగరంలో ఎక్కడా మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చెత్తచెదారం తొలగించే పనులు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే నారాయణ పురం వద్ద కూడా డ్రైనేజీ కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి, వర్షపు నీరు, మురుగునీరు సజావుగా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఇంచార్జి డిసిపీ మూర్తి, ఏసీపీ పార్వతి ప్రియ, ఉన్నారు.



# విద్యార్థుల జీవితానికి పునాది మాత్రమే.





### ఉద్యోగం సాధించిన ప్రతి ఒక్కరు సత్తా చాటుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 8 ( నంది పత్రిక )** విద్యార్థుల జీవితానికి ఇదొక పునాది అని మాత్రమే గ్రహించాలని,ఉద్యోగం సంపాదించిన ప్రతి ఒక్కరు తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్లోబల్ టాక్స్ సమస్త సంస్థ హెచ్.ఆర్ .కళ్యాణి పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో ఈరోజు మహా ఉద్యోగ సమ్మేళనం ముగింపు కార్యక్రమం ఎంత ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ కే.బీ.వి .సుబ్బయ్య హాజరయ్యారు, గ్లోబల్ టాక్సెస్ సంస్థ హెచ్ఆర్ కళ్యాణి , బ్లూవింగ్స్ టాక్స్ సంస్థ మేనేజర్ ఆదిత్య , ఐకాన్ ఫైల్స్ సంస్థమేనేజర్ వెంకటేష్ , ప్రణవి , ఔరా టాక్స్ సొల్యూషన్స్ సంస్థ మేనేజర్ యశ్వంత్ , రవి , సతీష్ శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ ముఖాముఖిలో పాల్గొనడం వల్ల విద్యార్థులు వారికి తెలియని ఎన్నో విషయాలను వారు తెలుసుకున్నారు అని చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. సింక్రియన్ సంస్థలు ఉద్యోగం రావడం చాలా అదృష్టం అని పేర్కొన్నారు. గ్లోబల్ టాక్స్ సంస్థ హెచ్ ఆర్ కళ్యాణి మాట్లాడుతూ ఇంటర్వ్యూ ఎలా ఉంది ఉద్యోగం సంపాదించిన ప్రతి ఒక్క విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. మీకు నవంబర్ 15వ తేదీన ఉద్యోగంలో చేరవలసి ఉంటుంది మీ కళాశాల యాజమాన్యం వారితో మాట్లాడి ఏ విషయం తెలియజేస్తాము. నవంబర్ 15వ తేదీ నుంచి బ్లూవింగ్స్ టాక్స్ సంస్థ మేనేజర్ ఆదిత్య మాట్లాడుతూ ఇప్పుడు మీ మీ జీవితానికి ఇది ఒక ప్రారంభం మాత్రమే మీరు ఏంటి అనేది నిరూపించుకోవడానికి ఇదొక పునాది. ఒక్కసారి సింక్రియన్ సంస్థలో ఉద్యోగం సంపాదిస్తే మీరు ఇంకా ఉన్నత స్థానాలు అందుకోవచ్చు అని తెలియజేశారు. ఈ సింక్రియన్ సంస్థలో 50% మేరకు జీతం పెంపు జరుగుతుంది అని తెలియజేశారు. మా నుంచి ఒక్కటే వినతి మీకు ఇంగ్లీష్ భాగ మాట్లాడండి అని విద్యార్థులకు సూచనలు అందించారు. మీరు ఉద్యోగం చేసిన మీకు 14 వేల జీతం అనేది అందుతుంది అని తెలియజేశారు. ఒకప్పటి విద్యార్థులే ఇప్పుడు ఉద్యోగస్తులుగా మారారు. కళాశాల ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో మహా ఉద్యోగ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉంది. మన కళాశాల నుంచి 46 మంది విద్యార్థులు ఈ ఉద్యోగాలలో ఎంపిక అవడం చాలా ఆనందకరంగా ఉంది అని తెలియజేశారు. రాత్రి పూట ఉద్యోగం చేయటం అని బాధపడకుండా ఎంతో కష్టపడి పని చేస్తుంటే వారి భవిష్యత్తు ఇంకా మెరుగుపడుతుంది వారికి తెలియని ఎన్నో కొత్త విషయాలను వారు నేర్చుకుంటారు అని తెలియజేశారు. వాటి వలన మీ అభివృద్ధి అనేది ఉంటుంది ఈ ముఖాముఖిలో ఎంపికైన విద్యార్థులను ఎంతగానో అభినందించారు మరియు ఎంపిక కానటువంటి విద్యార్థులను ముందున్న అవకాశాల కోసం మీరు తయారుగా ఉండండి అని తెలియజేశారు.

కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఈ ముఖాముఖిలో ఎంపికైనటువంటి విద్యార్థులను ఎంతగానో అభినందించారు. మన కళాశాల నుండి 46 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో ఆనందకరంగా ఉందని వ్యక్తపరిచారు. ఈ సాయంత్రం వేళలో ప్రతి ఒక్కరు ముఖాలలో సంతోషంతో వెలుగుతున్నాయి దీనికి కారణం వారు ఉద్యోగాలలో ఎంపిక కావడం అనేది స్పష్టంగా అర్థం అవుతుంది అని తెలియజేశారు. చివరగా మహా ఉద్యోగ సమ్మేళనానికి హాజరైనటువంటి గ్లోబల్ టాక్స్ సంస్థ హెచ్ఆర్ కళ్యాణి , బ్లూవింగ్ ట్రాక్ సంస్థ మేనేజర్ ఆదిత్య , ఐకాన్ ఫైల్ సంస్థ మేనేజర్ వెంకటేష్ , హౌరా టాక్స్ సొల్యూషన్స్ మేనేజర్ ను ఘనంగా సన్మానించారు ఈ ఉద్యోగ సమ్మేళనం లొ ఉద్యోగం సాధించిన వారి వివరాలు

జి.టాక్స్. హైదరాబాద్ తెలుగు జ్యోతి శ్రీ ఎట్టపు సుజిత సేలముల కీర్తన సుమన శ్రీ షేక్ జువేరియా అష్వాక్ అంజుమ్ షేక్ పి. పవన్ దుట్టాల యోగి లక్ష్మీ ప్రసన్న రెడ్డి పందిళ్లపల్లి గణేష్ కె. సుజాత చాకలి చైతన్య అంపవతిన వీర ఉషా శ్రీ నీరుకట్టు సోను క్రోన్ టాక్స్,హైదరాబాద్ సంద పూజిత చబోలి నందిని పోతు ఇందు ఓబులాపురం ఉదయ శ్రీ నాగ పవిత్ర బేతి సి. జ్యోతి ఔరా టాక్స్ సొల్యూషన్స్ జయ కీర్తన షేక్ మహమ్మద్ రసూల్ అంపవతిన వీర శ్రీ కె. సంతోష్ కుమార్ దూదేకుల ఖాసిం వలి షేక్ అర్షియా టి. ఉషారాణి షేక్ బాను షేక్ నౌషీబా మహెక్ బత్తిని సుమంత బ్లూ వింగ్ టాక్స్ అండ్ ఐకాన్ ఫ్లయర్స్ సింధు వడ్డే ఎం. వెంకట స్వప్న తేజ కాంత జ్యోత్స్నసాత్రీ హన్నా పరిమళ కాటిపోగు మైథిలి విజయ లక్ష్మి దూదేకుల ఖాసిం వలి కొండేపోగు సంతోష్ కుమార్ గంధం వైష్ణవి పసుపుల సౌజన్య గుండ్లపల్లి అఖిల చింతల జయంతి మినిగ లక్ష్మీ దేవి టి. శ్రుతి డి. యోగి లక్ష్మీప్రసన్న శ్రావణ్ కుమార్ అష్వాక్ అంజుమ్ షేక్ భార్గవి కె. హేమ ప్లేస్మెంట్ లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, శుభాకాంక్షలు తెలిపారు...





## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

### అవగాహన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ అబ్దుల్ అలీం.



**బేతంచెర్లఅక్టోబర్8(నందిపత్రిక).** బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్.రంగాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి ఆధ్వర్యంలో,హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు,యువత మత్తుకు దూరంగా ఉండాలిలిలి అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ అలీం , ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి, వారి బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసు కుంటున్నారని అన్నారు.విద్యార్థి దశ నుండి,మత్తు పానీయాలపై అవగాహన కలిగి ఉండి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,జ్ఞానంతో చదువు కోవాలని,అప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు.మత్తు పదార్థాలకు అలవాటు పడితే,చిన్న -పెద్ద- తల్లి -చెల్లి -అన్న- తమ్ముడు- బంధుప్రీతి,ఇటువంటివి మర్చిపోయి, ఉన్మాదుల్లా తయారై,సోదర సోదరీ భావాలను మరిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు.కనుక విద్యార్థులు మత్తు పదార్థాలను దూరంగా ప్రార దోలి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుమ్మకొండలో వైఎస్సార్సీపీ ఐడీ కార్డుల పంపిణీ

### పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి : రేగటి రాజశేఖరరెడ్డి

**డోన్ – నంది పత్రిక అక్టోబర్ 8** డోన్ మండలం గుమ్మకొండ గ్రామంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు. ఐడీ కార్డులు పార్టీ కార్యకర్తలకు గుర్తింపుతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో మరింత బాధ్యతగా పనిచేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తాయని నాయకులు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను గ్రామంలోని ప్రతి కుటుంబానికి చేరేలా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ విధానాలను వివరించాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగటి రాజశేఖరరెడ్డి, సోమేశ్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, సుధాకర్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పార్టీ ఐక్యతను కాపాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



## మహానందిలో పుణ్యక్షేత్రంలో వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

### అక్టోబర్ 11 నుండి 20 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మహానందీశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీ కామేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయంలోని కళ్యాణ మండపంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ముందుగా వేదపండితులు, అర్చకులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తుల వద్ద ఆహ్వాన పత్రికలు ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఈవో మరియు చైర్మన్ మాట్లాడుతూ శ్రీ కామేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 11వ తేదీ ఆదివారం నుండి 20వ తేదీ మంగళవారం వరకు 10 రోజుల పాటు శ్రీ కామేశ్వరి దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వేడుకగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ విశేష అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆయా రోజుల్లో అమ్మవారి అలంకారాల వివరాలు:

11.10.2026 (ఆదివారం) పాడ్యమి: చిత్ర నక్షత్రం శైలపుత్రి దుర్గ అలంకారం
12.10.2026 (సోమవారం) విదియ: స్వాతి నక్షత్రం బ్రహ్మచారిణి దుర్గ అలంకారం
13.10.2026 (మంగళవారం) తదియ: విశాఖ నక్షత్రం చంద్రఘంట దుర్గ అలంకారం
14.10.2026 (బుధవారం) చవితి: అనురాధ నక్షత్రం కూష్మాండ దుర్గ అలంకారం
15.10.2026 (గురువారం) పంచమి: జ్యేష్ఠ నక్షత్రం స్కందమాత దుర్గ అలంకారం
16.10.2026 (శుక్రవారం) షష్ఠి: జ్యేష్ఠ నక్షత్రం కాత్యాయని దుర్గ అలంకారం
17.10.2026 (శనివారం) సప్తమి: మూల నక్షత్రం కాళరాత్రి దుర్గ అలంకారం
18.10.2026 (ఆదివారం) అష్టమి: పూర్వాషాఢ నక్షత్రం మహాగౌరి దుర్గ అలంకారం
19.10.2026 (సోమవారం) నవమి: ఉత్తరాషాఢ నక్షత్రం సిద్ధిధాత్రి దుర్గ అలంకారం
20.10.2026 (మంగళవారం) దశమి: శ్రవణం నక్షత్రం శ్రీ కామేశ్వరి నిజరూపం దర్శనం అమ్మవారి దర్శనం ఉంటుందని తెలిపారు.



ఈ దేవీ నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ శతచండీయాగం, శ్రీచక్ర నవార్చణ, సహస్ర దీపాలంకార సేవ, దర్బారు సేవ, అలంకార గ్రామోత్సవం మరియు సామూహిక కుంకుమార్చన వంటి అనేక వైదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. భక్తాదులు అందరూ ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించు కుని కృపాకటాక్షాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు,దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా ఆస్తుల పరిరక్షణకు నంద్యాలలో

## “ప్రజా భిక్షాటన”

### విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన అఖిలపక్షం నాయకులు



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 8 ( నంది పత్రిక )** ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం నంద్యాల అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు అనగా శుక్రవారం ఉదయం 9.30 గంటలకు గాంధీ చౌక్లో “ప్రజా భిక్షాటన” కార్యక్రమం నిర్వహించనున్నట్లు అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ప్రకటించారు.గురువారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయంలోఒక ప్రకటన విడుదల చేసారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ..నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిలో రెండు ఎకరాలను రాజకీయ పార్టీకి కేటాయించడాన్ని రద్దు చేయడం, అర్.ఏ.అర్.ఎస్ ప్రాంగణంలోని తాత్కాలిక కలెక్టరేట్ను అక్కడి నుంచి తరలించడం ప్రధాన డిమాండ్లుగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు.రెండు ఎకరాల భూమిని 33 సంవత్సరాలకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి లభించేది కేవలం ₹6,000 మాత్రమేనని పేర్కొంటూ, ఆ ₹6,000 మొత్తాన్ని ప్రజల నుంచి భిక్షాటన రూపంలో సమీకరించి ప్రభుత్వానికి అందజేయడం ద్వారా ప్రజా ఆస్తులను కాపాడుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా, అర్.ఏ.అర్ ఎస్ నుంచి తాత్కాలిక కలెక్టరేట్ను తరలించేందుకు అవసరమైన నిధులను కూడా ప్రజల నుంచి సమీకరించేందుకు కూఅ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువత, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని “ప్రజా భిక్షాటన” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నిట్టూరు సుధాకర్ రావు, బిజ్జల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## బేతంచెర్ల పట్టణము నందు అందు బాటులో మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల అక్టోబర్ 8 ( నంది పత్రిక ).** 9/10/2026 శుక్రవారం( నేడే ) 10 గంటల నుండి రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి,బేతంచెర్ల పట్టణం లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో,వైసిపి మండల శ్రేణులకు, ప్రజలకు అందు బాటులో ఉంటారని గురువారం వైసిపి కార్యాలయం వారు ప్రకటన ద్వారా తెలిపారు.

## గ్రామాలను సందర్శించిన డోన్ మాజీ ఎంఎల్ఎ.కోట్ల సుజాతమ్మ.



**బేతంచెర్ల అక్టోబర్ 8 ( నంది పత్రిక ).** డోన్ మాజీ ఎంఎల్ఎ కోట్ల సుజాతమ్మ గురువారం నాడు బేతంచెర్ల మండలములోని ఎంబాయి గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు అంగన్ వాడి కార్యాలయమును సందర్శించారు. అలాగే బుగ్గాని పల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గ్రామాల ప్రజలు సుజాతమ్మకు స్వాగతం పలుకుతూ,అభిమానంతో బోకెన్లు అందజేశారు.

## ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే తొలగించాలి: ఏఐకేఎంఎస్ డిమాండ్




**వెలుగోడు, అక్టోబర్ 08 (నంది పత్రిక):**వెలుగోడు మండలం మోత్కూరు గ్రామం నుండి తిమ్మనపల్లె గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రమాదకరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వెంటనే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్. ఈ మేరకు గురువారం వెలుగోడు విద్యుత్ శాఖ ఏఈ రవీంద్ర నాయక్కు సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బి. ఆనంద్ మాట్లాడుతూ... మోత్కూరు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు రహదారికి ఆనుకుని ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ వల్ల నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు, వాహనదారుల ప్రాణ రక్షణ దృష్ట్యా దీనిని తక్షణమే బదిలీ చేయాలని కోరారు. దీనిపై ఏఈ రవీంద్ర నాయక్ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామస్థుల సమస్యపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం బి. ఆనంద్ మాట్లాడుతూ... విద్యుత్ అధికారులు ఇచ్చిన హామీ మేరకు వెంటనే చర్యలు తీసుకోకపోతే, మండల నాయకులు మరియు ప్రజలను సమీకరించిపెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు కే. రవి, ముబారక్, పెద్దక్కలతో పాటు మోత్కూరు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలుగోడు టీడీపీ నాయకుల ఇంట్లో శుభకార్యం.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన: బుడ్డా శైలజ

**వెలుగోడు, అక్టోబర్ 08 (నంది పత్రిక):**వెలుగోడు పట్టణంలోని షాదీ ఖానాలో నిర్వహించిన వివాహ విందు (రిసెప్షన్) కార్యక్రమం ఘనంగా జరిగింది. టీడీపీ వెలుగోడు టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్ కుమార్తె, టీడీపీ నాయకుడు వజీర్ కుమారుల వివాహ రిసెప్షన్ వేడుకకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ వేడుకకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సతీమణి బుడ్డా శైలజ ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వదించారు. వధూవరులు నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు అన్నారపు సీతమ్మ, అన్నారపు శేషిరెడ్డి (ఎం.ఏ), కలాం అబ్దుల్లాపురం భాష, ఖలీల్ ఖాన్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఇంతియాజ్ హుస్సేన్, ముజీబ్లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



# సిపిఐ దీక్షలకు ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక మద్దతు



**కర్నూలు సిటీ నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో నాలుగో రోజు చేరుకోవడం జరిగినది కలెక్టరేట్ ముందు 10:30 కు ప్రారంభమైన దీక్షలు నగర కార్యవర్గ సభ్యులు ఎం.బిసన్న అధ్యక్షతన జరిగినది కార్యక్రమానికి మద్దతు తెలియజేయడానికి వచ్చిన ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బస్తిపాడు రామకృష్ణారెడ్డి రాయలసీమ విద్యావంతుల వేదిక భాస్కర్ రెడ్డి ముస్లిం మైనారిటీ నాయకులు హమీద్ రాయలసీమ నీటి హక్కుల సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న ఈ దీక్షల లో పాల్గొని వారు మద్దతు తెలియజేశారు వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో చాలా ఏళ్లుగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని ఒక రకంగా ఇల్లు నిర్మించుకొని కాపురం ఉంటున్న ప్రతి పేదవాడికి ఇంటి పట్టా ఇవ్వాలని దాని ద్వారా పేదవాడికి జీవితంలో వెలుగు చూసినవారు అవుతారని ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కర్నూలు నగరంలో ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రతి పేదవాడికి పట్టా ఇవ్వాలని సిపిఐ పార్టీ చేస్తున్న ఈ న్యాయమైన దీక్షకు మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సమస్యను పరిష్కారం అయ్యేదాకా మీతో పాటు కలిసి పోరాడుతామని మీ సమస్య పరిష్కారం అయ్యేదాకా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి లు మహేష్ శ్రీనివాస్ రావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు అన్వర్ కుమార్ భద్ర కుమార్ అశోక్ నల్లన్న మహిళా నాయకురాలు కోటమ్మ వరలక్ష్మి మరియు మహిళలు పురుషులు అధిక సంఖ్యలో ఈ దీక్షలో పాల్గొన్నారు.




# ఈర్నపాడులో సోలార్ పై అవగాహన సదస్సు

## సోలార్ ఏర్పాటుకు కోటి నజరానా



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 8:** గ్రామాలలో వంద శాతం సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు వినియోగదారుల ముందుకు వస్తే కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు నజరానాగా ఇస్తుందని నంద్యాల విద్యుత్ ట్రాన్స్కో ఏడి సుబ్రహ్మణ్యం అన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు గురువారం సాయంత్రం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలకు విద్యుత్ వాడకం నిత్యవసరంగా మారిందని అన్నారు. రాబోవు రోజుల్లో బొగ్గును నీటిని ఆదా చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. పైసా ఖర్చు లేకుండా సోలార్ సూర్య రష్మి ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చు అని అన్నారు. ఇళ్లలో సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రిడ్ మీద ఆధార పడటాన్ని తగ్గించుకోవచ్చు అని అన్నారు. దీనివల్ల నెలవారి బిల్లులు కూడా ఆదా అవుతాయని చెప్పారు. సోలార్ నిర్వహణకు చాలా తక్కువ ఖర్చు అవుతుందని సౌర శక్తిని ఉపయోగించడం ద్వారా సంప్రదాయ ఇంధనాలు పవర్ గ్రిడ్ మీద ఆధారపడటం తగ్గుతుందని అన్నారు. సోలార్ ఏర్పాటుకు గాను కేంద్ర ప్రభుత్వం రాయితీలను కల్పించిందని ఏడి అన్నారు. ఒక కిలో వాట్ సిస్టంకు 30000 సబ్సిడీ, రెండు కిలోమీటర్ల సబ్సిడీకి 60 వేల సబ్సిడీ, మూడు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ సిస్టంకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ వస్తుందని అన్నారు. ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం బియ్యం సూర్యఘర్ ,ముఫ్త్ బిజిలి యువజన కింద రాయితీ లభిస్తుందని అన్నారు. ఈర్ణ పాడు గ్రామంలో ఇప్పటికే 19 మంది వినియోగదారులు సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకొని లబ్ధి పొందుతున్నారని, వీరందరికీ ప్రతినెల జీరో యూనిట్లు కరెంటు వస్తుందని పేర్కొన్నారు. సోలార్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన 19 మంది వినియోగదారులందరినీ ఏడీ సుబ్రహ్మణ్యం అభినందించారు. గ్రామంలో 100% వినియోగదారులు సోలార్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం కోటి రూపాయలు ఇస్తుందని ఏడీ పేర్కొన్నారు. దీని ద్వారా ఆ గ్రామంలో ఉన్న వీధిలైట్లు పాఠశాలలు దేవాలయాలు కమ్యూనిటీ హాలు ప్రభుత్వ భవనాలకు ఈ నిధులతో సోలార్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని, దీనివల్ల కరెంటు పూర్తిగా ఆదా అవుతుందని ఏడీ పేర్కొన్నారు. వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వినియోగించుకొని సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని ఏడి సుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి తోపాటు ఈర్నపాడు గ్రామ విద్యుత్ వినియోగదారులు ప్రజలు పాల్గొన్నారు.



# ఉడుములపాడు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల సూర్య

## రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని హామీ



**డోన్ – నంది పత్రిక అక్టోబర్ 8** డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామ చెరువును డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో నీటి లభ్యత, చెరువు పరిస్థితి, ఆయకట్టు రైతులకు అందుతున్న సాగునీటి సౌకర్యాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు.చెరువు ద్వారా రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులతో ఎమ్మెల్యే చర్చించారు. చెరువు అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోట్ల తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, గ్రామస్థులు చెరువుకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గౌరు హయాంలోనే అభివృద్ధి

## జిందాల్ యాజమాన్యం చొరవతో రెండు గ్రామాలకు బోర్లు

## గౌరు కుటుంబానికి, జిందాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు : మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి



**నంది పత్రిక గడివేముల** టిడిపి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గౌరు చరితమ్మ హయాంలోని గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బుజనూరు, గ్రంధివేముల గ్రామాలలో ప్రజలు ఎల్ నినో ప్రభావంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవడంతో బూజనూరు గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే గౌరు చరితమ్మ గారి దృష్టికి తీసుకొనిపోవడంతో చరితమ్మ, గౌరు వెంకట రెడ్డిగారు జిందాల్ యాజమాన్యంతో మాట్లాడి గురువారం బుజనూరు, గ్రంధివేముల గ్రామాలలో రెండు బోర్లు వేయించారని, సహరించిన జిందాల్ యాజమాన్యానికి దిలీప్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృత్ణతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గౌరు చరితమ్మ హయాంలోనే గ్రామాలు అన్నీ విషయాలలో అభివృద్ధి పథంలో ఉంటాయని, అందుకు నిదర్శనమే గత రెండు సంవత్సరాల నుండి జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, దేవాలయాలు, త్రాగు నీటి సౌకర్యాలు అని, ఇంకా భవిష్యత్తులో కూడా సమస్యలు లేని గ్రామాలుగా తీర్చి దిద్దటమే గౌరు చరితమ్మ లక్ష్యమని అన్నారు. బుజనూరు, గ్రంధివేముల గ్రామాలలో వేసిన బోర్ల లో కూడా దేవుని దయతో కొత్తగా వేసిన బోర్లలో నీరుకూడా 2.5/4 ఇంచుల నీరు పడిందని, కష్ట కాలంలో సహకరించిన జిందాల్ యాజమాన్యానికి బూజనూరు, గ్రంధివేముల ప్రజల తరుపున ప్రత్యేక కృత్ణతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జె ఎస్ డబ్లు సీ ఎస్ ఆర్ వారు, జె ఎస్ డబ్లు భాస్కర్, బుజనూరు టిడిపి సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి, గ్రంధివేముల టీడీపీ సీనియర్ నాయకులు ఎస్వీ రామమోహన్ రెడ్డి, గ్రంధివేముల, బుజనూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చొరబాటుదారుల కోసమే.. కాంగ్రెస్ 'ఓటు చోరీ' నాటకం!

**నకిలీ ఓట్లతో గెలిచేందుకే ఈ కుట్రలు**
**యూపీఏ హయాంలో ఏనాడూ ఓటర్ల జాబితా ప్రక్షాళన చేయలేదు**
**ఎన్నికల వ్యవస్థలపై నిందలు మోపడం హాస్యాస్పదం**
**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు.**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 8 ( నంది పత్రిక )** కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం దేశంలో అక్రమంగా ఉంటున్న చొరబాటుదారులను కాపాడుతూ, కాంగ్రెస్ పార్టీ 'ఓటు చోరీ' నాటకానికి తెరతీసిందని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయాల కోసం చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ, అక్రమార్కుల ఓట్లతో గెలవడానికే రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థలపై ఆ పార్టీ నిందలు మోపుతోందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. నకిలీ ఓట్లు, అక్రమ వలసదారుల కోసం 2004 నుంచి 2014 వరకు కనీసం ఒక్కసారి కూడా దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటర్ల జాబితా ప్రక్షాళన (సర్ ) నిర్వహించలేదని ఆయన ఆరోపించారు. దశాబ్దాల పాటు ఓటర్ల జాబితాను పట్టించుకోకపోవడం వల్లనే దేశవ్యాప్తంగా కోట్లాది నకిలీ నమోదులు, 2.8 కోట్ల మరణించిన వారి పేర్లు జాబితాలో పేరుకుపోయాయని అభిరుచి మధు పేర్కొన్నారు. నేడు మళ్లీ అక్రమంగా దేశంలోకి వచ్చిన రోహింగ్యాలు, బంగ్లాదేశీయులకు అండగా నిలిచేందుకే రాహుల్ గాంధీ ఈ ఓటు చోరీ నాటకాన్ని తెరపైకి తీసుకొచ్చారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. స్వతంత్ర సంస్థలైన ఎన్నికల సంఘాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను బద్నాం చేసి, అక్రమార్కుల ఓట్లతో ఎలాగైనా గెలవాలన్నదే కాంగ్రెస్ అసలు ప్లాన్ అని అభిరుచి మధు ఆరోపించారు. దొంగ ఓట్లను పోగేసి గద్దెనెక్కాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.



# మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందించిన ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం..



**నంది పత్రిక గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని బూజునూరు గ్రామం వద్ద బుధవారం నాడు లారీ ప్రమాదం జరిగి మృతి చెందిన గౌతమ్ ( 23) కుటుంబానికి ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి, అసోసియేట్ ప్రెసిడెంట్ శివన్న, కోశాధికారి కేసి నాగన్న, ఉపాధ్యక్షుడు ధనుంజయ, కర్నూలు నగర కార్యదర్శి తవుడు శ్రీనివాసుల ఆధ్వర్యంలో గురువారం నాడు ఉదయం మృతి చెందిన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపినట్లు జిల్లా కురువ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె పాపారాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఆవుల గౌతం (23) తండ్రి సుబ్బారాయుడు నికి దహన సంస్కారాల నిమిత్తం ఐదు వేల రూపాయలు వారు అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే యుక్త వయసు వచ్చినటువంటి గౌతమ్ (23) మృతి చెందడంతో తల్లిదండ్రులు ఎంతో తమ బాధను వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంగం ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక సహాయ సహకారాలు అందించే వరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామితోపాటు ఉపాధ్యక్షుడు ధనుంజయ, అసోసియేట్ ప్రెసిడెంట్ శివన్న, కోశాధికారి కేసీ నాగన్న ,కర్నూల్ నగర కార్యదర్శి తవుడు శ్రీనివాసుల,తోపాటు జిల్లా సహాయ కార్యదర్శి ఒగ్గు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కే పాపారాయుడు, కురువ సంఘం సభ్యులు యమదండు రమణయ్య, యమదొండు ఎల్లప్ప, బిలకల గూడూరు శ్రీనివాసులు, బాలస్వామి, కురువ శివ, తదితర కురవ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# వార్డ్ అభివృద్ధి పనుల గురించి చర్చిస్తున్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీ పరిధిలోని 49 వ వార్డు హిందుస్తాన్ నగర్ కాలనీ వాసులతో జరిగిన సమావేశంలో మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ లలో మౌళిక సదుపాయాల కల్పన కొరకు హ్యామ్ పథకం కింద త్వరలో ప్రారంభం చేయబోవు సీ సీ రోడ్లు గురించి మరియు ఇతర సమస్యలు పైన చర్చించిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు 49 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ కో కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్ మరియు ఈ కార్యక్రమంలో కరుణాకర్ శ్రీనివాసులు,కోదండ రాముడు, రఫీ,రామచంద్రయ్య, బ్రహ్మయ్య ఆచారి, సోమయ్య ఆచారి, తదితరులు పాల్గొన్నారు.



# టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ని ఘన స్వాగతం పలికిన జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూలు సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ టిడ్కో కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు వేములపాటి అజయ్‌కుమార్ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చింతా సురేష్‌బాబు నాయకత్వంలో కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్యా విక్రమ్‌కుమార్ అజయ్‌కుమార్ ని ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, నియోజకవర్గంలోని పలు అంశాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు.వీరి వెంట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌదీలోని భారతీయులకు హెచ్చరిక.. వీడియోలు షేర్ చేయొద్దన్న ఎంబసీ వెల్లడి

సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారత పౌరులకు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక హెచ్చరిక జారీ చేసింది. దేశంలోని పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్న నేపథ్యంలో భారతీయులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారులు జారీ చేసే అధికారిక సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది.

ఈ దాడులకు సంబంధించిన వీడియోలను లేదా వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయవద్దని, వాటిని రీపోస్ట్ చేయవద్దని ఎంబసీ సూచించింది. పరిస్థితుల దృష్ట్యా అవసరమైతే ఇళ్లకే పరిమితం కావాలని ప్రకటనలో పేర్కొంది.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ.. రూ.22.6 లక్షల కోట్లు సమీకరించాం: సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దశకు ఏపీ మారుతోందని, ప్రపంచ పెట్టుబడిదారులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆయన గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి చంద్రబాబు ఈ సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల రూపంలో పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 7.1 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సాంకేతికత ఆధారిత పాలనతో వ్యాపార అనుమతులు, ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.

# అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాలను విశ్వ వ్యాప్తం చేయాలి..!



## డిఆర్వో కె. మల్లికార్జునుడు అధ్యక్షతన ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం

## ఈనెల 25, 26వ తేదీల్లో కన్నుల పండుగగా గంథం, ఉరుసు మహోత్సవాలు

**కడప, బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక:** కడప ఖ్యాతిని విశ్వ వ్యాపితం చేసేలా.. అమీన్ పీర్ దర్గా మహోత్సవాలను భక్తి భావం, పర్యాటక వైభవాన్ని ప్రతిబింభించేలా.. అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో చేపట్టాలని.. డిఆర్వో కె. మల్లికార్జునుడు.. దర్గా ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై.. డిఆర్వో కె. మల్లికార్జునుడు అధ్యక్షతన ఊరుసు ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిలుగా డిఆర్వో తోపాటు... ఏఎస్పీ ప్రకాశ్ బాబు, కడప ఆర్డీవో మురళి, నగర కమీషనర్ భవానీ ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. సాధ్యాత్మికం, పర్యాటక వనరులు కలబోసిన వైఎస్ఆర్ కడప జిల్లా ఖ్యాతిని దేశ విదేశాల్లో ప్రతిబింభించేలా గతంలో కంటే ఈ ఏడాది ఉరుసు ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ, సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లను పూర్తిచేసి.. ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని, ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఉరుసు మహోత్సవాల్లో భాగంగా.. ఇప్పటికే ఈ నెల 12వ తేదీ "జేలా" కార్యక్రమంతో.. ఊరుసు ఉత్సవాలకు నాంది పలకడం జరుగుతుందన్నారు. ఉరుసు మహోత్సవాల సందర్భంగా.. ముఖ్యమైన 5 రోజుల పాటు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, దర్గా.. వరకు నగరంలోని అన్ని రూట్లను కవర్ చేస్తూ.. నిరంతరాయంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ఉత్సవాల్లో భాగంగా దర్గా, వాణిజ్య సముదాయాలకు విద్యుత్ దీపాలంకరణలో ఎక్కడా కూడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు.వీఐపీలు, ప్రోటోకాల్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. కడప నగరంలో జరిగే అతిపెద్ద మహోత్సవాన్ని ప్రపంచం వీక్షించేలా.. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలన్నారు. పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, మంచినీరు వసతులకు ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం శాఖల వారీగా చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు

.ఏఎస్పీ ప్రకాష్ బాబు మాట్లాడుతూ.. ఊరుసు మహోత్సవాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు కన్నుల పండుగగా జరుగనుందని.. ప్రధానంగా 25, 25వ తేదీల్లో జరిగే గంధం, ఉరుసు ఉత్సవ ఘట్టాలకు లక్షలాది మంది భక్తులు, విఐపిలు హాజరవుతారన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఉరుసు మహోత్సవాన్ని జరిపించడంలో పోలీసు శాఖ అన్ని రకాల భద్రత చర్యలను చేపట్టిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. రూట్ మ్యాపింగ్ చేసి సిబ్బందికి డ్యూటీలు కేటాయిస్తున్నామన్నారు.

**ఉరుసు మహోత్సవాల్లో ప్రధాన కార్యక్రమాలు**

24-10-2026వ తేది మొదటి రోజు ఉదయం 10 గంటలకు సర్ గిరోలు, షఖీర్లు, ఊరేగింపుతో దర్గా షరీఫ్ షరీఫ్ నకు వచ్చి చదివింపులు ఇచ్చి వారి స్తానంలో బిస్తర్ చేయుదురు. 25 తేదీ రెండవ రోజు గంధం కార్యక్రమంలో భాగంగా ఉదయం.. దర్గా నుండి బాదుల్లా సాహెబ్ మకాన్ వరకుపకీర్ల ఊరేగింపు సాంగ్యం, సాయంత్రం పీఠాధిపతులు దివ్యాసనం, ధ్యాన తపస్సు. రాత్రి గంధం ఊరేగింపు, ఫేతెహ సమర్పణ, ఖవాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 26వ తేదీ మూడవ రోజు.. ఇదార-యే-అమీనియా చిస్తీయా వార్షిక నివేదిక. రాత్రి ఉరుసు మహోత్సవం, ఎద్దుకబండ్ల చౌహరీ ఖలీఫల చాందినీ, గంధం ఊరేగింపు, చదివింపులు, ఖవాలీ మొదలైన పవిత్ర పుణ్య కార్యక్రమాలు జరుగుతాయి. 27 వ తేదీ నాల్గవ రోజు.. తహలీల్ ఫతేహ ఉత్సవంలో భాగంగా.. ప్రసాద సమర్పణ, సంబంధిత హోలీ ప్రార్థనలు, రాత్రి ప్రముఖ విద్వాంసులతో 82వ ఉర్దూ కవి సమ్మేళనం (ముషాయిరా) జరుగుతుంది. 28వ తేదీ ఐదవ రోజు.. రాత్రి 10గంటల నుండి తెల్లవారి 3 గంటల వరకు సమాఖానీ సజ్జదనషీన్ పీఠాధిపతి వారి ఆధ్వర్యంలో ఖవాలీ, ఖురాన్ పఠనం, తదితర కార్యక్రమాలు 29 వ తేదీ ఆరవ రోజు.. ఫకీర్లతో పీఠాధిపతులు వారి వాటర్ గండిలోని హాజరత్ మస్తాన్ స్వామివారి దర్శనం, జెండా ప్రతిష్ట, చదివింపులు. ఈ కార్యక్రమంలో... అమీన్ పీర్ దర్గా మేనేజర్ మహ్మద్ అలీఖాన్, డిఎంహెచ్ఓ, ఫైర్, ఆర్టీసీ మైనారిటీ, ఈ&పీఆర్, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, దర్గా మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాపై ప్రత్యేక పునఃపరిశీలనకు ప్రత్యేక కార్యక్రమం..!





## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడమే లక్ష్యం

## అనర్హుల పేర్ల తొలగింపుతో పాటు పొరపాటున తొలగిన అర్హుల పేర్ల పునఃచేర్పునకు అవకాశం

**కడప, బ్యూరో చీప్ అక్టోబర్ 8 : నంది పత్రిక** అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు జాబితాలో లేకుండా చూడాలనే ఎన్నికల సంఘం లక్ష్యానికి అనుగుణంగా ప్రత్యేక పునఃపరిశీలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ2026లో భాగంగా జూన్ 15 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మరణం, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం, బహుళ నమోదులు, ఆచూకీ లభించకపోవడం తదితర కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా 44,89,512 మంది ఓటర్లు తమ చిరునామాల్లో అందుబాటులో లేనట్లు గుర్తించినట్లు వివరించారు. అనంతరం అనర్హుల పేర్లు, మరణించినవారి పేర్లు, మారినవారి పేర్లు, బహుళ నమోదులను తొలగించి జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా అనంతరం నోటీసుల ప్రక్రియలో అక్టోబర్ 6 నాటికి మరో 1,73,071 మంది ఓటర్లు తుది జాబితాలో చేర్చేందుకు అర్హులు కాదని గుర్తించినట్లు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46,62,583 పేర్లు తొలగింపు పరిశీలన పరిధిలోకి వచ్చినట్లు పేర్కొన్నారు.వైఎస్సార్ కడప జిల్లాలో 9,524 మంది అనర్హులుగా గుర్తించగా, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, బహుళ నమోదులు (ఏఎస్‌డీడీ) కింద 2,44,919 మంది ఓటర్ల వివరాలు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ వివరాలను బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి మరోసారి పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను ధ్రువీకరించనున్నట్లు చెప్పారు.పొరపాటున అర్హుడైన ఓటరు పేరు తొలగిపోయినట్లు గుర్తిస్తే, సంబంధిత వ్యక్తితో ఫారం6 దరఖాస్తు చేయించి, తగిన ధ్రువీకరణ అనంతరం నిరంతర నవీకరణ ప్రక్రియలో ఓటర్ల జాబితాలో పేరు చేర్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి మిగిలిపోకుండా చూడటమే ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ2026లో భాగంగా రాష్ట్ర తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 16న ప్రచురించనున్నట్లు తెలిపారు. తుది జాబితాలో పేరు లేకపోయిన అర్హులైన వారు, తదుపరి అర్హత తేదీల నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసి అర్హత పొందిన వారు నిరంతర నవీకరణలో భాగంగా ఫారం6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

# రోడ్డుపై తవ్విన వారిపై కేసు నమోదు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో ప్రజాధనంతో నిర్మించిన రహదారులపై గుంతలు తవ్వడం, మేకులు కొట్టడం వంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ చేయొద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్స్ చట్టం, 1994లోని సెక్షన్ 197 ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిస్తున్న విషయం విదితమే. అయితే, నగరంలోని గణేష్ నగర్-2లో షామియానాల కోసం రహదారులపై గుంతలు తవ్విన విషయం గురువారం కమిషనర్ దృష్టికి రావడంతో మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో వివాహాలు, నిశ్చితార్థాలు, గృహప్రవేశాలు, పూజా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలు, ఇతర శుభకార్యాల నిర్వహణకు షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేసేటప్పుడు రహదారులపై గుంతలు తవ్వడం, మేకులు కొట్టడం వంటి పనులను ఎట్టిపరిస్థితుల్లోనూ చేయొద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఒకసారి రహదారిని తవ్వడం వల్ల ఏర్పడే ప్యాచ్‌ల కారణంగా రోడ్డు నాణ్యత దెబ్బతింటుందని, మున్ముందు అదే ప్రాంతంలో గుంత మరింత పెద్దదిగా మారి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందని, అంతేకాకుండా పదేపదే ప్యాచ్‌లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన రహదారులకు నష్టం కలగకుండా షామియానాల కోసం కాంక్రీట్ స్టాండ్లనే ఉపయోగించాలని ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలతో పాటు కార్యక్రమ నిర్వాహకులు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# కస్తూర్బా పాఠశాలలో నూతన బోరు బావిఏర్పాటు.




**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 08 (నంది పత్రిక)** మండల కేంద్రమైన రుద్రవరం లోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం కొరకు గురువారం నూతన బోరు బావి ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఉన్న పాత బోరు బావి త్రాగునీరు సరిగా లేకపోవడంతో విద్యార్థులకు త్రాగునీరు అందించేందుకు కొత్త బోరు బావి ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారిగనియా నిధులు మంజూరు చేయడంతో గురువారం పాఠశాలలో బోరు బావి వేసినట్లు ఇన్చార్జి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వరరెడ్డి తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన బోరుకు విద్యుత్ మోటారు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని ఏఈ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు అల్లడి చంద్రశేఖర్, అన్నదాత ఓబులయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదుకు భారీగా దరఖాస్తులు.. 4.88 లక్షల అప్లికేషన్లు

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియ భారీ ఎత్తున కొనసాగుతోంది. కొత్త ఓటర్ల నమోదు, ఉన్న పేర్లలో సవరణల కోసం లక్షలాదిగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. అయితే, క్షేత్రస్థాయి విచారణకు అనేక మంది ఓటర్లు హాజరు కాకపోవడంతో తుది జాబితాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం కనిపిస్తోంది.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న దేశ్ పాండే సద్దాం హుస్సేన్



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చనుగండ్ల గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీకి ప్రసవం (డెలివరీ) నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయం బీజేపీ కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ అనుచరుడు, బీజేపీ మైనారిటీ మోర్చా కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి దేశ్ పాండే సద్దాం హుస్సేన్ కి తెలియడంతో వెంటనే స్పందించారు.అనంతరం కర్నూలు నగరంలోని అక్షయ బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి గర్భిణీ స్త్రీకి అవసరమైన రక్తాన్ని దానం చేశారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడేందుకు మన వంతు సహాయం చేయడం ఎంతో గొప్ప సేవ. రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని ఈ సందర్భంగా దేశ్ పాండే సద్దాం హుస్సేన్ తెలిపారు. "రక్తదానం ప్రాణదానం" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి, అవసరమైన వారికి రక్తదానం చేయాలని ఆయన కోరారు.

# వీఆర్ఏల సమ్మె.. హామీలు అమలు చేయాలని డిమాండ్



**పోరుమామిళ్ల, అక్టోబర్ 8 ( నంది పత్రిక ):** గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను తక్షణమే పరిష్కరించి, తమ న్యాయమైన డిమాండ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ వీఆర్ఏలు చేపట్టిన శాంతియుత సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘ నాయకులతో చర్చలు జరిపి న్యాయం చేయాలని పోరుమామిళ్ల మండల వీఆర్ఏల సమితి కోరింది. 2024 ఎన్నికల ముందు పాదయాత్రలు, బహిరంగ సభల్లో వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని గుర్తుచేశారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో వీఆర్ఏలకు కేవలం రూ.10,500 వేతనం మాత్రమే అందుతోందని, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో రూ.24 వేల నుంచి రూ.40 వేల వరకు వేతనాలు ఉన్నాయని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం అందించడంతో పాటు వేతనాలు పెంచి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండల అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నారాయణ, హరికృష్ణ, వరాలు తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# వడదెబ్బ సోకి మహిళ మృతి.





**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 8 (నంది పత్రిక)** మండలంలోని కొండమాయపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ( 59) అనే మహిళ వడదెబ్బ సోకి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు బుధవారం లక్ష్మీదేవి ఆర్ నాగులవరం గ్రామ సమీపంలోని పంట పొలాల్లో పచ్చి మిరప కాయలు కోయడానికి తోటి కూలీలతో పాటు వెళ్లిందన్నారు. అక్కడ ఎండ వేడిమి ఎక్కువగా ఉండడంతో పచ్చిమిరపకాయలు కోస్తూ అస్వస్థతకు గురైందన్నారు. పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత తనకు ఆరోగ్యం సరిగా లేదని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు ఆమెను చికిత్స నిమిత్తం రుద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ కొలుకోలేక మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలకు భర్త నడిపి రంగముని, ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారన్నారు.

# వినాయక ఘాట్‌కు మునుపటి శోభ తీసుకొద్దాం

## కెసి కెనాల్‌లో చెత్తాచెదారం వేసి అపరిశుభ్రం చేయొద్దు

## వినాయక ఘాట్ ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడుకుందాం

## నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని వినాయక ఘాట్‌ను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది మునుపటి శోభను తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సిబ్బందిని ఆదేశించారు. గురువారం వినాయక ఘాట్‌ను కమిషనర్ పరిశీలించారు. ఘాట్ పరిసరాల్లో ఎక్కడా అపరిశుభ్రత కనిపించకుండా శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఘాట్ పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, ఇతర అవశేషాలను పూర్తిగా తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.వినాయక ఘాట్‌కు వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేలా, ఘాట్ పరిసరాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, పరిశుభ్రతను కాపాడేలా ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.వినాయక ఘాట్ ఒక ఆధ్యాత్మిక, పవిత్ర ప్రదేశమని, అందువల్ల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కెసి కెనాల్‌లో చెత్తాచెదారం వేయరాదని, నీటి ప్రవాహం లేని సమయంలో చెత్తాచెదారం వేయడం కారణంగా తలెత్తే సమస్యలను గతంలో ప్రజలందరూ గమనించారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నగర ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు.

# సత్య నాదెళ్ల, మస్క్‌లకు అమెరికా జాతీయ పురస్కారాలు.. ప్రశంసలు కురిపించిన ట్రంప్

అమెరికా టెక్నాలజీ రంగంలో విశేష సేవలందించిన పలువురు దిగ్గజాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశ అత్యున్నత పురస్కారాలతో సత్కరించారు. వైట్ హౌస్‌కు అనుబంధంగా జరిగిన ఓ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సహా పలువురు టెక్ లీడర్లకు ఆయన జాతీయ పతకాలను ప్రదానం చేశారు.'గోల్డెన్ ఏజ్ ఆఫ్ అమెరికన్ ఇన్నోవేషన్' పేరుతో జరిగిన సదస్సులో భాగంగా ఈ పురస్కార ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్, ఎన్విడియా సీఈఓ జెన్‌సెన్ హువాంగ్, ఏఎండీ సీఈఓ లిసా సూలకు 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్' పురస్కారాన్ని అందజేశారు. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మైఖేల్ డెల్‌లకు 'నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్' పతకాన్ని బహూకరించారు.

# రూ. 1 కోటి 20 లక్షల విలువైన 589 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్






**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో గురువారం 6 వ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు మరియు స్థానిక పోలీసులు రికవరీ చేసిన 589 మొబైల్ ఫోన్లను, సుమారు రూ.1 కోటి 20 లక్షల విలువైన ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆరు విడతల మొబైల్ రికవరీ కార్యక్రమాల్లో ఇప్పటివరకు రూ. 7.36 కోట్ల విలువైన 3,670 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ కేవలం ఆర్థిక విలువ కలిగిన వస్తువు మాత్రమే కాదని, బ్యాంకింగ్ లావాదేవీలు, ఫోన్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, వ్యక్తిగత సమాచారం, జ్ఞాపకాలు వంటి అనేక ముఖ్యమైన వివరాలు అందులో ఉంటాయన్నారు. అందువల్ల మొబైల్ ఫోన్ పోయినప్పుడు ఆర్థిక నష్టంతో పాటు బాధితులు భావోద్వేగపరమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు.బాధితుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఐటీ కోర్ టీమ్, సైబర్ ల్యాబ్ పోలీసులు, స్థానిక పోలీసులు సమన్వయంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి తీసుకొచ్చారన్నారు. రికవరీ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పొరుగు రాష్ట్రాల నుంచి కర్నూలు పోలీసులు రికవరీ చేశారన్నారు. 1) జి.ఎస్. రవికుమార్ (ఫారెస్ట్ ఆఫీస్ ఏవో, కర్నూలు): కర్నూలులో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను హైదరాబాద్‌లో గుర్తించి కర్నూలు టూటౌన్ పోలీసులు రికవరీ చేశారు. 2) టి. శిరీష (పిఠాపురం): మంగళగిరిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బెంగళూరులో గుర్తించి ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు రికవరీ చేశారు.

3) ఎం. రంజిత్ (కడప): తమిళనాడులో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను తమిళనాడులో గుర్తించి ఉలిందకొండ పోలీసులు రికవరీ చేశారు.

4) పి. సాంబశివుడు (కర్నూలు): కర్నూలులో పోయిన మొబైల్ ఫోన్‌ను మహారాష్ట్రలో గుర్తించి కర్నూలు తాలూకా పోలీసులు రికవరీ చేశారు.

5) ఎస్. దానం (పేపర్ బాయ్, కర్నూలు): కర్నూలు, సి.క్యాంప్ లో పోయిన మొబైల్ ఫోన్‌ను తమిళనాడులో గుర్తించి కర్నూలు త్రీటౌన్ పోలీసులు రికవరీ చేశారు.

**ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి ...** ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా ఆందోళన చెందకుండా కేంద్ర ప్రభుత్వం అందించిన సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) పోర్టల్‌లో వెంటనే మొబైల్ ఐ ఎం ఈ ఐ నంబర్, ఇతర వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.సి ఈ ఐ ఆర్ లో నమోదు చేసిన వివరాల ఆధారంగా పోలీసులు మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేసి రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటారన్నారు.

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత వివరాలను సి ఈ ఐ ఆర్ లో నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐలు మధుసూదన్ రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ ఎస్ఐలు వెంకట మోహన్, ఆశాలత, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు అభివృద్ధికి గుండ్రేవులే దిక్సూచి





**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష**

**గుండ్రేవుల ప్రాజెక్టుపై కళాశాలల్లో అవగాహన సదస్సు**

**తెలంగాణలో సైతం సంతకాలు సేకరిస్తాం**

**కరువు నివారణకు శాశ్వత మార్గం గుండ్రేవులే**

**సాగు, తాగునీటితో పాటు పారిశ్రామిక అభివృద్ధికి బాట**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు, పారిశ్రామిక అభివృద్ధికి గుండ్రేవుల ప్రాజెక్ట్ ఎంతో కీలకమని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష అన్నారు. గుండ్రేవుల ప్రాజెక్ట్ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు స్థానిక బి.క్యాంప్ (డాక్టర్స్ కాలనీ)లోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలో కరువు నివారణకు గుండ్రేవుల ప్రాజెక్ట్ శాశ్వత మార్గమని తెలిపారు. ప్రాజెక్ట్ ద్వారా సాగు, తాగునీటి అవసరాలు తీరడంతో పాటు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా బాటలు పడతాయని అన్నారు. గుండ్రేవుల ప్రాజెక్ట్ ఆవశ్యకతను విద్యార్థులు, ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్ట్ సాధన కోసం తెలంగాణలో సైతం సంతకాలు సేకరించే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ఇందిరా శాంతి మాట్లాడుతూ.. నీరు ప్రాణాధారమని, నీటి లభ్యత లేకపోతే పంటలు పండకపోవడంతో పాటు రైతులు నష్టపోవడం, ప్రాంత అభివృద్ధి, రాష్ట్ర, దేశ అభివృద్ధిపై ప్రభావం పడుతుందని అన్నారు. గుండ్రేవుల ప్రాజెక్ట్ సాకారమైతే కర్నూలు జిల్లాలో నీటి కొరత సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షులు డా. మన్సూర్ రహిమాన్ మాట్లాడుతూ.. గుండ్రేవుల ప్రాజెక్ట్ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ప్రాజెక్ట్ ఆవశ్యకతను తెలుసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. సోమశేఖర్ సింగంశెట్టి, డా. రోషన్న, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## గ్రామ సేవకులకు మద్దతు తెలిపిన సిపిఐ



**కర్నూల్ సిటీ నందిపత్రిక** గ్రామాసేవకుల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కృష్ణ, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి శేషకుమార్, సిపిఐ పార్టీ నాయకులు శివశంకర్ లు విమర్శించారు. గ్రామ సేవకుల న్యాయమైన సమస్యలు పరిష్కరిచాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గర నిరాహార దీక్షల శిభిరానికివెల్లి గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణ,సిపిఐ పట్టణ కార్యదర్శి శేష కుమార్ యాదవ్ ,సిపిఐ పట్టణ నాయకులు శివశంకర్ లు మాట్లాడుతూ,, పట్టణాలలో ,గ్రామాలలో ,ఇంటింటికి వెళ్లి, నిరంతరం వ్యవసాయం, వెలుగు, పోలీస్, రెవెన్యూ, ఉపాధి లాంటి ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో నిరంతరం ప్రజాసేవలు అందించే ,గ్రామ సేవకులను ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని వారు ధ్వజ మెత్తారు. గ్రామాసేవకుల న్యాయమైన సమస్యలు పరిష్కార విషయంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని, చాలీచాలని, జీతాలతో వారి కుటుంబాలను గడుపుకోలేక పెరిగిన ధరలతో ,ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు .ఎన్నో సంవత్సరాలుగా, ఉన్నత చదువుకున్న వారు కూడా ఇదే వృత్తిలో ఉన్నారని, వారికి పదోన్నతి కల్పించాలని, వారిపట్ల ప్రభుత్వం స్పందించాలని వారు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి సంబంధించినటువంటి సమస్యలను పరిష్కరించాలని, వారి జీతాలు ఈప్పుడు రు 10,500 ఉన్నాయని, ఇవి ఏమాత్రం సరిపోవని,సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం కనీస వేతనం 25 వేల రూపాయలు వరకు పెంచి, వారికి సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ మండల కార్యదర్శి హీ రావలి, బికేఎంయు మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆచారి, బికె యంయు పట్టణ ఉపాధ్యక్షులు , ట్రాక్టర్ నాగేష్, రైతు సంఘం నాయకులు లక్ష్మన్న, గౌరప్ప, హమాలి నాయకులు సాయి, గ్రామ సేవకులు కొండయ్య ,నాగరాజు, రంగన్న ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

## మండలంలో ఘనంగా ముగిసిన 72వ వన్యప్రాణి వారోత్సవాలు




**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక)** నంద్యాల ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ డా. చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ వన్యప్రాణి వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.ఇందులో భాగంగా అక్టోబర్ 3న మహానంది గిరిజన పాఠశాల, రామకృష్ణ ఎయిడెడ్ స్కూల్, తిమ్మాపురం ఏపీ మోడల్ హైస్కూల్, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ విభాగాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.వారోత్సవాల చివరి రోజైన గురువారం నాడు తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల అటవీ క్షేత్రాధికారి ఉదయ్ దీప్ ముఖ్య అతిథిగా పాల్గొని, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతకు, వన్యప్రాణుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యార్థి దశ నుంచే అడవులు, జంతువుల పట్ల ప్రేమను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, డీఆర్వో హైమావతి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలి



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాలలోని ప్రజలు ఇళ్ళలో వాడి మిగిలిన వ్యర్థాలను తడి, పొడి చెత్తలను వేరు వేరుగా క్లాప్ మిత్రలకు అందిచాలని డిప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు అన్నారు. గురువారం మండలంలోని శివపురం గ్రామంలో పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్ల వద్దకు వచ్చి చెత్త సేకరణ చేసే క్లాప్ మిత్రలకు ప్రజలు సహకరించి తడి, పొడి చెత్తను వేరువేరుగా ఇచ్చి సహకరించాలన్నారు.గ్రామాల పరిశుభ్రతకు అందరు సహకరించాలన్నారు

# పెద్ద కంబ లూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 08 (నంది పత్రిక):** మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు సిపిఐ తాలూకా కార్యదర్శి కొమ్ము భాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దకంబలూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మందల పంపిణీ కార్యక్రమం రుద్రవరం మండల సిపిఐ కార్యదర్శి బాల నరసింహుడు గ్రామ శాఖ కార్యదర్శి నాగ నరసింహుడు ఆధ్వర్యంలో పెద్ద కంబలూరు గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయం బస్టాండ్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం లోగ్రామ ఆరోగ్య సేవా సిబ్బంది గ్రామ ప్రజలకు వివిధరకాల జబ్బులకు సంబంధించిన టాబ్లెట్స్ మందులు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ సభ్యులు వెంకటేశ్వర్లు, రాజన్న, క్లైమేట్ ,పుల్లయ్య పాల్గొన్నారు.

# అడవులువన్య ప్రాణులను కాపాడుకుందాం.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 08 (నంది పత్రిక):** అడవులు వన్య ప్రాణులను కాపాడుకుందామని రుద్రవరం అటవీ రేంజ్ సబ్ డిఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజి ఆఫీసర్ ముర్తుజావలి అన్నారు. గురువారం 72వ వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సందర్భంగా రుద్రవరం లోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ ఆధ్వర్యంలో పశువుల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ అడవుల్లో వన్యప్రాణులకు సోకే వ్యాధులు వాటి నివారణ వాటిని ఎలా రక్షించాలి టీకాల ప్రాముఖ్యత అటవీ ప్రాంత సమీపాన ఉన్న గ్రామాల పశువుల కాపరులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం సబ్ డీఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాల ఉద్దేశ్యం, అడవులు మరియు వన్యప్రాణుల ప్రాముఖ్యత గురించి వివరించారు.అడవి జంతువుల బారి నుండి తమ పంట పొలాల రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసుకునేటువంటి కార్యకలాపాలలో భాగంగా రైతులు పంటపొలాలకు విద్యుత్ తీగలను అమర్చడం,ఉచ్చులు, వలలు మరియు ఇతర అక్రమ వేట పద్ధతుల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థులకు వివరించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం, అక్రమ వేటను నిరోధించడం మరియు వన్యప్రాణుల ఆవాసాలను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వన్యప్రాణి వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన ముత్యాలపాడు, అహోబిలం లో నిర్వహించిన ఏకో ట్రైల్ వాక్ లో గెలుపొందిన విద్యార్థులకువాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు పురస్కారం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పి మాబుఖాన్, జి శ్రీనివాసులు, టీ రామకృష్ణ వి జేమ్స్ పాల్, బీట్ ఆఫీసర్లు ఈ,సురేంద్ర గౌడ్ , నాగ హుస్సేనయ్య , మదన గోపాల్,బిఈ నగేష్ సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పత్తికొండ నూతన డీఎస్పీ వంశీధర్ గౌడ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** గురువారం పత్తికొండ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వంశీధర్ గౌడ్ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.పత్తికొండ సబ్ డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో ఆపరేషన్ థియేటర్లలో ఆకస్మిక తనిఖీ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కే. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని వివిధ ఆపరేషన్ థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెలో ఉన్న నేపథ్యంలో, ఆసుపత్రిలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని సూపరింటెండెంట్ పరిశీలించారు. ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్లలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది విధుల్లో ఉన్నారా, రోగులకు అవసరమైన సేవలు అందుతున్నాయా అనే అంశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె కారణంగా ఆసుపత్రిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోగులకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని చెప్పారు.అత్యవసర వైద్య సేవలు, ఆపరేషన్లు నిరంతరాయంగా కొనసాగేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఆదోనిలో హై టెన్షన్ లాయర్ల మధ్య ఘర్షణ







**న్యాయవాదుల తీరుపై సామాన్యుల షాక్**

**ఒకరిపై ఒకరు కొట్టుకున్న న్యాయవాదులు**

**ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర హై టెన్షన్**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని పట్టణంలో గురువారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హై టెన్షన్ పరిస్థితి నెలకొంది ఇద్దరూ న్యాయవాదుల మధ్య ఘర్షణ జరిగింది ఆదోని పట్టణంలోని తిరుమల నగర్ లో ఒక స్థలం కోసం రెండు వర్గాలు తమ తమ న్యాయవాదులను పెట్టుకొని కేసు విషయం లో విచారణ జరుగుతుండగా ఈ సంఘటన జరిగింది బుధవారం వై ఆర్ మల్లికార్జున కోర్ట్ ప్రాంణంలో నిన్న రెండు వర్గాల మధ్యవాదాపులు వాదన జరిగాయి అందులో భాగంగా వైర్ మల్లికార్జున తరఫున న్యాయవాదులు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు గురువారం ఆ విషయంపై పురుషోత్తం రెడ్డి తమ అనుచరులతో నిన్న జరిగిన సంఘటన గురించి టూటౌన్ పోలీస్ స్టేషన్ లో విచారణ కోసం వస్తుండగా రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకొని ఘర్షణ జరిగింది ఇందులో మల్లికార్జున అనే న్యాయవాదికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఉదయం నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రణ రంగంగా రెండు వర్గాల మధ్య హై టెన్షన్ నెలకొంది పోలీసులు బందోబస్తు ఇరువర్గాల కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు

కానీ ఆదోనిలో ఎప్పుడు జరిగిన రీతిగా టూ టౌన్ స్టేషన్ ముందు భారీగా ఇరువర్గాల ప్రజలు తో కిటికీలాడ పోతుంది పోలీసులు అప్రమత్తమై ఇరువర్గాలను చెదగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రజలు ఒక ఉన్నత స్థానం న్యాయవాదులు రోడ్డుపై ఇలా కొట్టుకోవడంపై ఇది ఎక్కడ న్యాయం అంటూ ముక్కు పైన వేలు వేసుకుంటూ వెళ్లిపోయారు కొత్తగా ఆదోని ఏఎస్పీ జయ శర్మ బాధ్యతలు చేపట్టిన రోజే ఈ సంఘటన జరగడం చర్చియంగా మారింది ఇప్పటినుంచి ఆదోని ఏఎస్పి ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలని ప్రజలు అనుకుంటున్నారు

## తుగ్గలి మండలంలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు వేల్పులగోపాల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండల నందు తుగ్గలి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో టైలర్ లక్ష్మన్న అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి యస్ సి మోర్చా నంద్యాల జిల్లా ఇంచార్జి తుగ్గలి మండల ఇన్చార్జి వేల్పుల గోపాల్ మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవ సందర్భంగా జరుగు సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమములలో భాగంగా మన మండలం లో ఉన్న అన్ని గ్రామాలలో భారత ప్రధాని నరేంద్రమోదీ అందిస్తున్నా పతకాలను ప్రజలకు వివరించుటం ఉజ్వల గ్యాస్ యోజన వితంతువు వృద్ధాప్య ఒంటరి గ్రామ సడక్ యోజన విశ్వకర్మ యోజన ప్రధాన మంత్రి ముద్ర యోజన ప్రధాన మంత్రి ఆసరా పథకం పి యం కిసాన్ యోజన వంటి పలు పతకాలను ప్రజలకు అందేలా ప్రతి బిజెపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రానున్న సర్పంచ్ యం పి టి సి జెడ్ పి టి సి లుగా పోటీ చేసి కూటమి ప్రభుత్వంతో ప్రజలకు మేమున్నాం అనే భరోసా ఇవ్వాలన్నారు ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బ్రహ్మయ్య ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్ర మండల యువ మోర్చా అధ్యక్షులు రాము తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది.

**బిజెపి రాజ్యాంగాన్ని నాశనం చేస్తుంది**

**ఏఐసిసి సభ్యులు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి జె లక్ష్మీనరసింహ యాదవ్**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఎన్నికల కమిషనర్ను వెంటనే తొలగించాలని ఇండియా కూటమి నాయకులు ఏఐసిసి సభ్యులు, మాజీ డిసిసి అధ్యక్షులు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జే లక్ష్మీనరసింహ యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి నేతలు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని బిజెపి రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందని బిజెపి ప్రభుత్వానికి జోబు సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాడని వాటిని దుర్వినియోగం చేస్తున్నాడని రాష్ట్రపతి, ప్రధాని, ప్రతిపక్ష నేత, ఎన్నికల కమిషన్ సభ్యులుగా ఉన్న కమిటీని మార్పులు చేసి ప్రధాని, కేంద్రమంత్రి, ప్రతిపక్ష నేతతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి మెజార్టీ తీర్మానంతో వారికి అనుకూలంగా జీవోలు అమలు చేస్తున్నారని ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వ్యక్తి కమిషనర్ గా నియమించి వారికి అనుకూలంగా 13 కోట్ల 30 లక్షల ఓట్లు తొలగింప చేశారని ఆ ఓట్లన్నీటిని పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి డిమాండ్ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలు ముక్తకంఠంతో ఓట్ల దొంగతనం జరుగుతుందని చెప్పినా ప్రధాని మోదీ, అమిత్ షా ప్రజాస్వామ్యాన్ని వారి గుప్పెట్లో పెట్టుకుని దేశాన్ని పాలించాలని చూస్తున్నారని ఎన్నికల కమిషన్ సభ్యులు జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలను 13సార్లు వ్యతిరేకించారని అయినా జ్ఞానేష్ కుమార్ కు చలనం లేదని ఆయనను వెంటనే తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ ను ఎన్నికల కమిషన్ నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని కేరళలో అధికారంలో ఉన్నప్పుడు ఇలాగే ప్రవర్తించాడని దాదాపు 13 శాతం ఓట్లను ఓటు హక్కు లేకుండా చేశాడని ఇలాంటి వ్యక్తిని ఎన్నికల కమిషన్ నుండి తక్షణమే తొలగించాలని అలాగే కర్నూలు జిల్లాలో 13వ తేదీన సేవ్ డెమోక్రసీ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని నిదానంతో ఇండియా కూటమి భారీ ప్రదర్శన ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీకి అందరూ హాజరు కావాలని ఇండియా కూటమి నేతలు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషనర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ఎంతోమంది ఓటు హక్కును కోల్పోవలసి వస్తుందని ఇలాంటి ఎన్నికల కమిషనర్ ను వెంటనే తొలగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు తెలంగాణలో బిజెపి అభ్యర్థి అరవింద్ ఎన్నికల ప్రచారంలో ఎవరికి ఓటు బటన్ నొక్కిన ఆ ఓటు నాకే పడుతుంది అని బహిరంగంగా ప్రకటించుకున్నారని అలాంటి బిజెపి పాలనలో మనం ఉన్నామని సుధాకర్ బాబు గారు ఎద్దేవ చేశారు.

ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర ఇన్చార్జి సయ్యద్ ఖాద్రి బాషా, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం సుంకన్న, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి సి టి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్, వార్డు ఇన్చార్జి షబ్బీర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బి మహేంద్ర నాయుడుమొదలగు వారు పాల్గొన్నారు.

## ఎన్ సిసి కి అనంత డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల ఎంపికలు



**ఆళ్లగడ్డ ప్రతి అక్టోబర్ 8, నంది పత్రిక :** ఎన్ సి సి లో చెరెందుకు అనంత డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక అయ్యారు. గురువారం 2026– 27 విద్యా సంవత్సరానికి అనంత డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ సి సి లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసేందుకు 28 ఆంధ్ర బెటాలియన్ నుంచి పి ఐ స్టాఫ్ అర్జున్ కళాశాలకు విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. అనంతరం కళాశాల, కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి కళాశాలప్రిన్సిపల్ కొల్లం నరసింహ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించడంలో ఎన్ సిసి ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎన్ సి సి ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వం, బాధ్యతాయుతమైన పౌరసత్వం వంటి మంచి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి టి ఒ పి. ఆదిత్య, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్ఐ జయశేఖర్**



**కొత్తపల్లి – నంది పత్రిక :** సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న అఘాయిత్యాలపై మహిళలు జాగ్రత్తగా ఉండడమే కాకుండా చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ జయశేఖర్ అన్నారు. గురువారం‘ సాయంత్రం మండల కేంద్రంలో ప్రజలకు పాములపాడు ఏఎస్ ఐ. శక్తి టీం సిబ్బంది నూర్ అహమ్మద్ ఆధ్వర్యంలో శక్తి యాప్పై అవగామహన కల్పించారు. ముందుగా గ్రామంలో చట్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐఐ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ఏదైన సమస్య వస్తే సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. బాల్యవివాహలు, గుడ్, బ్యాడ్ టచ్, ఆన్లైన్ మోసాలు, ఓటీపీ ఫ్రాడ్స్, రహదారి నియమాలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ అపద సమయాల్లో మహిళలకు రక్షణగా ఉంటుందన్నారు. ప్రతి మహిళ, యువతులు, విద్యార్థినిలు వారి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో ఈ యాప్ను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూర్ ఉమెన్ హోంగార్డు సుప్రియ, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహానందిలో పూర్ణాహుతితో ముగిసిన వరుణ యాగం



**మహానంది,అక్టోబర్ 08 (నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి, సమృద్ధిగా వర్షాలు కురవాలనే పవిత్ర సంకల్పంతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మహానంది దేవస్థానంలో 3 రోజుల పాటు నిర్వహించిన వరుణయాగం పూర్ణాహుతితో ముగిశాయి. లోకకల్యాణాన్ని, పాడిపంటల వృద్ధిని ఆకాంక్షిస్తూ ఆలయ మర్యాదల ప్రకారం ఈ యాగ క్రతువును అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూర్తి చేశారు. ఈ విశేష ముగింపు ఉత్సవంలో ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి లచే యాగశాలలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమాలను సంపూర్ణం చేశారు. యాగ ముగింపు అనంతరం, హోమగుండం వద్ద పూజించిన పవిత్రమైన వరుణ కలశ జలముతో ఆలయ గర్భాలయంలోని మహానందీశ్వర స్వామివారికి శాస్త్రోక్తంగా విశేష అభిషేకం నిర్వహించారు. వరుణ దేవుని కృపతో రాష్ట్రవ్యాప్తంగా కరువు తీరి, సమృద్ధిగా వర్షాలు పడాలని ఆలయ అధికారులు ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటలి, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8, నంది పత్రిక** పరిసరాల శుభ్రత కోసం శ్రమధానం చేసి, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి, వ్యతిగత పరిశుభ్రత కోసం చేతులు బాగా శుభ్రం చేసుకోవాలని బాలల సంరక్షణ అధికారి కె శ్రీనివాస్ తెలిపారు. జిల్లా మహిళాఅభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి వి.లీలావతి ఆదేశాల మేరకు గురువారం ఆళ్లగడ్డ లోనీ బాలసదనంలో స్వచ్ఛత ఈసేవ (ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమ మాసం) లో భాగంగా శ్రమదానం చేసి, మొక్కలు నాటి, చేతుల పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలసదనం ఇంచార్జీ బి.నాగాజ్యోతి, అకౌంట్స్ అండ్ స్టోరీకీపర్ భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు మండల టెక్నికల్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 8:** బండి ఆత్మకూరు మండలంలో వి బి జి రామ్ జి లో టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అభిషేకం రాజు పై సస్పెన్షన్ వేటు వేస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలుస్తోంది. ఉపాధి పనులకు సంబంధించి వాటిని నిర్వహించడంలో అవసరమైన ప్రక్రియను సక్రమంగా నిర్వర్తించకపోవడంతో కూలీలకు తగిన స్థాయిలో ఉపాధి పనులను కల్పించకపోవడంతో డ్వామా పిడి చర్యలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. జిల్లాలో చాలామంది టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి పనుల నిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరించినట్లు గా తాజా సమాచారం. టెక్నికల్ అసిస్టెంట్లు విధి నిర్వహణలో ఈ విధంగా వ్యవహరిస్తూ ఉంటే సంబంధిత అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఏం చేస్తున్నారన్నది చర్చకు దారితీస్తూ ఉంది. ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టి సారించి టెక్నికల్ అసిస్టెంట్ల పనితీరుపై పర్యవేక్షించి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ల పట్ల చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు

## ప్రధాన రహదారిని వెంటనే డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి. ఏఐవైఎఫ్




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎమ్మిగనూరు ప్రజల రాకపోకలకు ఎంతో కీలకమైన చిన్నహుల్తి, జూటూరు, బిల్లేకల్లు, కైరుప్పల,అగ్రహారం, గుడికల్ గ్రామాల మీదుగా ఎమ్మిగనూరు వరకు ఉన్న రహదారిని వెంటనే డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పత్తికొండ సిపిఐ ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, పత్తికొండ మండల కార్యదర్శి సిద్దు జిల్లా సమితి సభ్యులు అల్తాఫ్ ఉపేంద్ర ఆచారి సూరి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రజల ప్రాణ భద్రత, ప్రాంత అభివృద్ధి కోసం డబుల్ రోడ్డు నిర్మాణం ఇక ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలి.

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్?కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. దిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్టు తెలిపారు. అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని

## సమయపాలన పాటించాలి

**- ఎంపీడీఓ మేరీ**



**కొత్తపల్లి – నంది పత్రిక :** సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. గురువారం మండలంలోని నందికుంట గ్రామ సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలన్నారు. అదేవిధంగా సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. ప్రతి సిబ్బంది సమయపాలన పాటించాలని లేకపోతే చర్యలు తప్పవన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీల అరెస్టు అక్రమం అప్రజాస్వామికం





## నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా సర్ అక్రమాలపై ప్రశ్నిస్తే అరెస్టులా?
## ప్రజల ఓటు హక్కు కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదు
## బిజెపికి ఏజెంట్లుగా ఎన్నికల సంఘం
## ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్
## నంద్యాల జిల్లా అధ్యక్షులు గార్లపాటి మద్దిలేటి స్వామి

**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరంలో నంద్యాల చెక్పోస్ట్ దామోదరం సంజీవయ్య భవనం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలు దొంగ ఓటుతో గెలిచిన బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ అమిత్ షా, ఎన్నికల సి ఈ సి జ్ఞానేష్ కుమార్ వీరందరు ప్రజా స్వామ్యాన్ని ఓటు తొలగింపు ద్వారా కూని చేస్తున్నారని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిసి సభ్యులు కర్నూల్ జిల్లా ఇంచార్జ్ లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రధాని మోడీ, అమిత్ షా, ఎన్నికల కమిషనర్ చిత్ర పటలకు నిప్పు అంటించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం అని ఓట్ల తొలగింపు, సర్ అక్రమాలపై ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు ప్రజాస్వామ్య పద్దతిలో శాంతియుతంగా నిరసన తెలపడం ప్రజల హక్కు అని, ప్రజల ఓటు హక్కును కాపాడటం మనందరి భాద్యతని తెలిపారు. మహిళలని చూడకుండా అరెస్ట్ చేయడం దారుణమని ప్రతి పక్ష గొంతు నొక్కలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు ఓట్ల చోరీ పై దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలని సర్ ముసుగులో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించినందుకు సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఒక పూట కూడా తిండి దొరకని పేదవాడికైనా, లక్షల కోట్లు ఉన్న ధనవంతుడికైనా ఓటు దగ్గర సమానమే. రాజ్యాంగం మనకిచ్చిన వజ్రాయుధం లాంటి పవిత్రమైన ఓటు బీజేపీ అధికార దాహానికి దుర్వినియోగం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి కాపు కాయాల్సిన ఈసీ మోడీ కి కాపు కాస్తోందని విమర్శించారు. ఇవ్వాళ దేశంలో ఎన్నికల కమిషన్ అంటే "ఎలక్షన్ చోర్ కమిషన్".- మోడీ ఓట్ల దొంగ కాబట్టే ఈ మౌనం. రాహుల్ గాంధీ బయటపెట్టిన నిప్పు లాంటి నిజాలపై సమాధానం చెప్పే దమ్ములేక ..డిక్లరేషన్ అంటూ వెనకుండి నాటకాలు ఆడిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ కి జీ హుజూర్ అనకపోతే.. రాహుల్ గాంధీ సంధించిన 5 ప్రశ్నలపై ఈసీ వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో నంద్యాల జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు గార్లపాటి మద్దిలేటి స్వామి శ్రీశైలం సమన్వయకర్త ఇస్మాయిల్, ఆళ్లగడ్డ సమన్వయకర్త బరగోడ్ల హుస్సేన్ బాష, నందికొట్కూరు సమన్వయకర్త తేనె నాగరాజు, బనగానపల్లె సమన్వయకర్త బాలు, కొడుమూరు సమన్వయకర్త అనంత రత్న మాదిగ, కర్నూలు జిల్లా మైనార్టీ చైర్మన్ ఖాజా హుస్సేన్ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఓసి బాషా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి సుంకన్న కర్నూల్ సిటీ నాయకులు షబ్బీర్ కర్నూల్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మహేంద్ర నాయుడు, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నంద్యాల పార్లమెంట్ 16 వార్డుల ఇంచార్జ్ రజాక్ వలి, జిల్లా అధికార ప్రతినిధి వై సంజీవ కుమార్, నంద్యాల కేకేసీ చైర్మన్ హబీబ్ పఠాన్ ఖాన్, నంద్యాల మైనారిటీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, స్టేట్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయ రమణ, నంద్యాల బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ ఆరిఫ్,నంద్యాల కాంగ్రెస్ కమిటి టౌన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ లు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్ పట్టణంలోని కొత్తపేటలో మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన

## మహిళల భద్రతకు శక్తి యాప్‌ను వినియోగించాలి



**డోన్, అక్టోబర్ 8 నంది పత్రిక** డోన్ సబ్ డివిజనల్ శక్తి టీం ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేటలో మహిళలకు మహిళా భద్రత, శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ సునీల్ శరన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ శ్రీనివాస్ ఉత్తర్వులతో డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ భాషా ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలపై సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులు, అసభ్యకర ప్రవర్తన వంటి ఘటనలను ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఎవరైనా మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే 112 లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే చిన్నపిల్లలపై వేధింపులు, బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలపై కూడా మహిళలకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫేక్ మెసేజీలు, అనుమానాస్పద లింకులు, ఎపికె ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. మహిళలు అప్రమత్తంగా ఉండటంతో పాటు, తమకు లేదా ఇతర మహిళలకు ఏదైనా ప్రమాదం ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని శక్తి టీం సభ్యులు తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్థానిక ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన సిబ్బంది వివరాలను సిద్ధం చేసుకోవడంతో పాటు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్లు, ఎన్నికల సామగ్రి తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను రాజకీయ పార్టీలకు వివరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నటుడు నానా పటేకర్ కన్నుమూత

భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి.

# కర్నూలు రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఆదోని ఏఎస్పీ జయ శర్మ ఐపీఎస్





**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ఆదోని ఏఎస్పీగా నూతనంగా నియమితులైన జయ శర్మ ఐపీఎస్ గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో గ్రేహౌండ్స్‌లో అసాల్ట్ కమాండర్‌గా విధులు నిర్వహించిన జయ శర్మ ఐపీఎస్ , ఆదోని ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని, కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ , జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జయ శర్మ ఐపీఎస్ కి శుభాకాంక్షలు తెలియజేసి, ఆదోని సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# కొక్కారంచలో సీసీ రోడ్ల నిర్మాణనికి భూమి పూజ

## - పల్లె పండుగతో 3.0 నిర్మాణం - క్లస్టర్ ఇంచార్జ్ నారపురెడ్డి




**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని కొక్కారంచ గ్రామంలో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని కొత్తపల్లి క్లస్టర్ ఇంచార్జ్ నారపురెడ్డి తెలిపారు. ఆయన నంద్యాల పార్లమెంటు ఇన్చార్జ్ శివనందారెడ్డి మరియు శాసనసభ్యులు జయసూర్య ఆదేశాల మేరకు గురువారం సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు దోహదపడతాయని తెలిపారు. సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమని, సిమెంట్ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బూత్ ఇంచార్జ్ లక్ష్మన్న గౌడ్, రమణ రెడ్డి చిన్న స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ భద్రత, డీప్‌ఫేక్‌ల కట్టడిపై సమాలోచనలు

కృత్రిమ మేధ (ఏఐ) నియంత్రణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఏఐ భద్రత, డీప్‌ఫేక్‌ల కట్టడి, మానవ కేంద్రిత విధానం వంటి అంశాలపై దృష్టి సారిస్తూ, నెల రోజుల్లోగా ఒక సంప్రదింపుల పత్రం తీసుకురానున్నట్లు కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ పత్రం ఆధారంగానే భవిష్యత్తులో ఏఐ నియంత్రణ నిబంధనలను రూపొందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ అభివృద్ధి నివేదిక విడుదల కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు. ఏఐ నియంత్రణకు సమయం ఆసన్నమైందని, ఈ టెక్నాలజీని ఎలా నియంత్రించాలనే దానిపై అభిప్రాయాలు సేకరించేందుకే ఈ సంప్రదింపుల పత్రం విడుదల చేస్తున్నట్లు తెలిపారు. "ఏఐ వినియోగానికి సంబంధించిన భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. దీనిపై దృష్టి సారించేలా ఒక నియంత్రణ-కేంద్రీకృత సంప్రదింపుల పత్రం తీసుకురావాలని నేను విభాగాన్ని కోరుతున్నాను" అని వైష్ణవ్ పేర్కొన్నారు. డీప్‌ఫేక్‌లు సమాజంలో పెను సంక్షోభాన్ని సృష్టించగల ఒక పీడ అని వైష్ణవ్ అభివర్ణించారు.

# కంటి ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలి

## కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు




**కర్నూలు సిటీ నంది పత్రిక** కంటి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, నివారించగల అంధత్వాన్ని అరికట్టడం లక్ష్యంగా కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కంటి ఆసుపత్రి నుంచి డి ఎం హెచ్ ఓ కార్యాలయం మీదుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా సత్యనారాయణ రెడ్డి, నేత్ర వైద్య విభాగం హెచ్ ఓ డి డా యుగంధర్ రెడ్డి, డీపీఎం - డి బి సి ఎస్ డా హిమబిందు, ప్రాంతీయ కంటి ఆసుపత్రికి చెందిన నేత్ర వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు, ఆప్టోమెట్రిస్టులు, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, డి బి సి ఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం, కంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందడం, నివారించగల దృష్టిలోపాన్ని అరికట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కంటి ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, దృష్టికి సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# "ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ' పై ప్రజల అవగాహన సదస్సు

## మండల మరియు పట్టణ ప్రజలు సోలార్ విద్యుత్ తో తమ భవిష్యత్తు ను భద్రంగా మార్చుకోండి::: సింగిల్ విండో చైర్మన్ షహబుద్దిన్



**నంది పత్రిక ఆత్మకూరు** శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ఆత్మకూర్ పట్టణము అంబేద్కర్ సర్కిల్ నందు ఆత్మకూర్ డివిజన్ విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం"పై ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమంలో విద్యుత్ శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయశంకర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ సుబ్రహ్మణ్యం తో కలిసి పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ షహబుద్దిన్. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చే సోలార్ విద్యుత్ వలన భవిష్యత్తును భద్రంగా మార్చుకోవచ్చు అన్నారు. అదేవిధంగా కరెంటు ఈ ఈ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకుంటే దాదాపు 25 సంవత్సరాల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చు అన్నారు. ఏడి మాట్లాడుతూ సోలార్ వలన పవర్ కట్ సమస్య ను అధిగమించి, పర్యావరణాన్ని కూడా రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్, విద్యుత్ శాఖ సిబ్బంది షఫీ ఉల్లా, కిరణ్, నూర్ డీలర్లు వెంకటరమణ, శ్రీధర్ , అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో మహా వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రంలో భాద్రపద బహుళ త్రయోదశి పురస్కరించుకుని ప్రదోషకాల నందీశ్వరాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని బృందం,అర్చకులు మహానందీశ్వర స్వామివారి గర్భాలయం ఎదురుగా కొలువైన నందీశ్వరునికి ప్రదోషకాలంలో శాస్త్రోక్తంగా పూజలు చేశారు. స్వామివారికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు,పంచామృతాలతో విశేష అభిషేకం,హారతి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రదోషకాలంలో నందీశ్వరుడిని పూజిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యంపై అవగాహన శిబిరం



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):**ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, చిన్నారులు, వృద్ధులు మరియు మధుమేహ బాధితుల్లో కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు అందించేందుకు లయన్స్ క్లబ్ అఫ్ నంద్యాల అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో లోషి వీక్ ఆఫ్ సర్వీస్ "విజన్" కార్యక్రమం నిర్వహిస్తున్నారు.లయన్స్ క్లబ్ అఫ్ నంద్యాల మరియు లయన్స్ క్లబ్ అఫ్ నంద్యాల సేవ ప్రగతి సంయుక్త ఆధ్వర్యంలో శాంతిరామ్ మెడికల్ కాలజీ & జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో అక్టోబర్ 8, 9 తేదీల్లో కంటి అవగాహన మరియు కంటి పరీక్షల శిబిరం శరదా విద్య పీఠంలో నిర్వహిస్తున్నారు.ఈ శిబిరంలో చిన్నారులకు దృష్టి పరీక్షలు, కంటి చూపు సమస్యల గుర్తింపు వంటి సేవలు అందించనున్నారు. అవసరమైన వారికి కంటి సంరక్షణపై నిపుణుల సలహాలు కూడా అందిస్తారు.కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రారంభ దశలోనే గుర్తించి సరైన వైద్యం పొందడం ద్వారా చూపును కాపాడుకోవచ్చు" అని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.కంటి ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. "ఆరోగ్యకరమైన కళ్లు మెరుగైన చూపు ఉజ్వల భవిష్యత్తు" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.లయన్స్ సేవా స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని ఆరోగ్య సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సురేష్,రీజియన్ చైర్మన్ నిజముద్దీన్,జోన్ చైర్మన్ నాగరాజు,క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్. గెలివి సహదేవుడు,వేణు మాధవ్, సేవ ప్రగతి సీనియర్ సభ్యులు పెసల శ్రీకాంత్ మరియు శాంతిరామ్ వెద్యులు డాక్టర్ తౌహీదా, డాక్టర్ ఆదిత్య నరేంద్ర టెక్నీషియన్ కార్తీక్,సుజిత్ పాల్గొన్నారు.

## సురేంద్ర నగర్‌లో సేవా సంకల్ప్ అభియాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బద్వేల్ అక్టోబర్, 8 (నంది పత్రిక):**పట్టణ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్‌లో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన మాసోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యాధికారి డా. వై. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంరక్షణతో పాటు సంక్రమణ, అసంక్రమణ వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు బీపీ, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధులపై ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి బి. వెంగయ్య మాట్లాడుతూ ఐఈసీ కార్యక్రమాల ద్వారా వ్యాధుల నివారణ, గర్భిణీలకు పోషకాహారం ప్రాధాన్యత, 1415 సంవత్సరాల బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ, వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వి. జనార్ధన్ రావు, పి. క్రిస్టఫర్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు సుభాషిణి, అరుణ కుమారి, ప్రభావతి, కళావతి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అంతరిక్ష వారోత్సవ క్విజ్‌లో వెలుగోడు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రతిభ

### ప్రథమ, తృతీయ బహుమతులు కైవసం చేసుకున్న ముబాషిరా, కరీమున్



**వెలుగోడు, అక్టోబర్ 08 (నంది పత్రిక):**అంతర్జాతీయ అంతరిక్ష వారోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాలలోని ఎస్.వి.ఆర్. ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ, తృతీయ బహుమతులను సాధించారు. ఈ పోటీల్లో వెలుగోడు జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి బి/ఎస్ చదువుతున్న ఎస్. ముబాషిరా ప్రథమ బహుమతి, అదే తరగతికి చెందిన ఎస్. కరీమున్ తృతీయ బహుమతి సాధించారు. అంతరిక్ష విజ్ఞానం, గ్రహాలు, ఉపగ్రహాలు, అంతరిక్ష పరిశోధనలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్‌లో విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని ప్రదర్శించి బహుమతులను సొంతం చేసుకున్నారు.విద్యార్థుల ప్రతిభను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా మండల, జిల్లా స్థాయిలో నిర్వహించే విజ్ఞాన, సాంకేతిక పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రథమ, తృతీయ బహుమతులు సాధించిన ఎస్. ముబాషిరా, ఎస్. కరీమున్‌లను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## అక్టోబర్ 9న అమరావతిలో జనగణన2027 రెండో దశ జనాభా లెక్కింపునకు సన్నద్ధతపై రాష్ట్రస్థాయి సమావేశంకు హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** జనగణన2027లో రెండో దశగా నిర్వహించనున్న జనాభా లెక్కింపునకు సంబంధించి సన్నద్ధత, ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి సమావేశం అక్టోబర్ 9 శుక్రవారం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయం బ్లాక్5 కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించనున్నారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా సమావేశంలో పాల్గొననున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సమావేశం జరగనుంది. జనగణన2027 రెండో దశలో చేపట్టనున్న జనాభా లెక్కింపు ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సన్నద్ధత తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించనున్నారు. జనగణన2027 రెండో దశ జనాభా లెక్కింపును సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ, అధికారుల భాగస్వామ్యం, సమన్వయం, ముందస్తు ఏర్పాట్లపై సమావేశంలో మార్గదర్శకాలు అందించనున్నారు.



## జిల్లాలో 202627 సంవత్సరానికి మద్యం బార్ల లైసెన్సులో కేటాయింపులో పారదర్శకత

### లక్కీడ్రా ద్వారా 8 మద్యం బార్ల లైసెన్సుల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పరిధిలో 202627 సంవత్సరాలకు సంబంధించి జనరల్ కేటగిరీలో మద్యం బార్ల కేటాయింపు ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో నిబంధనల మేరకు పారదర్శకంగా లాటరీ పద్ధతిలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన లాటరీ ప్రక్రియకు సంబంధించి 8 మద్యం దుకాణాలకు గాను 64 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా లాటరీ ద్వారా అర్హులైన దరఖాస్తుదారులకు బార్లను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. కేటాయింపు ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.లాటరీ ద్వారా జిల్లాలోని 8 మద్యం బార్లకు కేటాయింపులు జరిగాయి. కేటాయింపులు పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి:

1. కాళ్ళ మండలం తొంట నాగ వెంకట రవి కుమార్
2. భీమవరం మున్సిపాలిటీ కొరాడ శ్రీనివాస్
3. భీమవరం రూరల్ మండలం మేడిది గీత
4. నరసాపురం రూరల్ మండలం పైడికొండల వెంకట గోపాల కృష్ణ
5. నరసాపురం రూరల్ మండలం రావి మాణిక్యాల రావు
6. నరసాపురం రూరల్ మండలం చల్ల భాస్కర వీరేంద్ర రావు
7. పెనుగొండ మండలం నెక్కంటి సాగర్ కృష్ణ
8. పెనుమంత్ర మండలం కుక్కల లక్ష్మీ నారాయణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ నిర్వహించడం ద్వారా కేటాయింపుల్లో పూర్తి పారదర్శకత పాటించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి సుబ్బారావు, ఎక్సైజ్ సిఐలు, ఎక్సైజ్ ఎస్ఐలు, లాటరీకి హాజరైన దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు అని ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా



**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** రాష్ట్రంలో మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం అమరావతి సచివాలయం నుండి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, దివ్యాంగులకు కోసం ర్యాంప్ సౌకర్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేసి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.భీమవరం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై అవసరమైన చర్యలు చేపట్టామని చెప్పారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, అదనపు ఎస్పీ విశ్వనాథరావు, జిల్లా పంచాయతీ అధికారి దోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉలిందకొండలో అంగన్వాడి ఉత్సవం



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం లోని ఉలిందకొండ అంగనవాడి 3 సెంటర్లో ఘనంగా అంగనవాడి ఉత్సవం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ జి ఐ అనురాధ, సూపర్ వైజర్ ఏ నాగేశ్వరమ్మ, సచివాలయం సిబ్బంది, వివేక్, దేగయ్య, గ్రామ పెద్దలు ఇద్దం ఇ వి రమణ ఇ శ్రీకాంత, ఎస్ షేక్షావలి, సి వెంకటరమణ అంగనావాడి టీచర్లు ఆదిలక్ష్మి, ఎం లక్ష్మీదేవి కె బాయిన, యు ప్రసన్న, కుమారి, కె పద్మవతి, ఎం అంజనమ్మ, పి నిర్మలదేవి వి చంద్రమ్మ, ఆయాలు. ఎం గాయిత్రి, ఎం ఈశ్వరమ్మ ఎం శైలజ బి గీత. జి రాజేశ్వరి, బి ముంతాజ్ బేగం, ఎం జ్యోతి ఐ సి డిఎస్ లబ్దిదారులకు గర్భవతులకు, బాలింతలకు పిల్లలకు, పౌష్టికాహారంతోనే మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని ఐసీడీఎస్ సూపరవైజర్ ఏ నాగేశ్వరమ్మ మహీళలకు సుంచించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కర్నూలులో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కర్నూలులో కాంగ్రెస్ గర్జన

### ఏఐసీసీ పిలుపుతో "బ్లాక్ డే ఫర్ ఇండియన్ డెమోక్రసీ" కార్యక్రమం

### కర్నూల్ డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు



**కర్నూలు సిటీ నంది పత్రిక** భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, ప్రజల ఓటు హక్కు మరియు ఎన్నికల వ్యవస్థ పరిరక్షణ కోసం ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో గురువారం కర్నూలులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. జిల్లా, నగర, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "బ్లాక్ డే ఫర్ ఇండియన్ డెమోక్రసీ"లి "బ్లాక్ డే ఫర్ ఇండియన్ డెమోక్రసీ " కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన చేపట్టారు. న్యూఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ మరియు ఇండియా బ్లాక్ ఎంపీలపై జరిగిన పోలీసు చర్యను డీసీసీ తీవ్రంగా ఖండించింది.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో తలెత్తుతున్న ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానం ఇవ్వాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ (సార్ ) ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కర్నూలు డిసిసి అధ్యక్షులు అడ్వ. క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, ఏఐసీసీ పిలుపును కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా విజయవంతం చేశాయని తెలిపారు.ప్రజల ఓటు ప్రజల హక్కు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఎన్నికల వ్యవస్థ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. ప్రజల కోసండ ప్రజల చేతడ ప్రజల కొరకు అనే స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. నిరసనలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి రాజ్యాంగాన్ని పరిరక్షించాలి", "ప్రజల ఓటు ప్రజల హక్కు", "ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కావాలి" అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ ప్రదీప్ రాయల్, ఐ యూ యం ఎల్ జిల్లా అధ్యక్షులు షోయబ్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాలఅమన్, యూత్ కాంగ్రెస్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ అలీఖాన్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ భాష, మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కే భాగ్యలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

## మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి

### నైపుణ్యభివృద్ధి కేంద్రాలుగా సిటిసిలు

### రూ.3.31కోట్లతో 36 కేంద్రాలకు 216 అధునాతన కంప్యూటర్లతో శిక్షణ

### మైనారిటీ యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి, అక్టోబరు 08. నంది పత్రిక:**రాష్ట్రం లో మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.గురువారం మంగళగిరి లోని ఉర్దూ అకాడమీ కార్యాలయం లో చైర్మన్ ఫారూక్ షుబ్లీ అధ్యక్షతన రూ.3.31 కోట్లతో 216 కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్ లు కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ల(సిటీసిలు) కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధి గా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై మాట్లాడారు. రాష్ట్రం లోని ఉర్దూ కంప్యూటర్ శిక్షణా కేంద్రాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసి, యువతకు మెరుగైన కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ నైపుణ్యాలు, ఉపాధికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ కు శ్రీకారం చుట్టిందన్నారు. లిశిక్షణ కేంద్రాలకు కంప్యూటర్లు పంపిణీ లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ చేపట్టిన కార్యాచరణను మంత్రి అభినందించారు.కర్నూలు, నంద్యాల, మంగళగిరి, విశాఖపట్నం, గుంటూరు మరియు మదనపల్లె సిటీసి లను ప్రత్యేకంగా మోడల్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ఉర్దూ సిటిసిల ఆధునీకరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్య,ఉపాధి అవకాశాల విస్తరణకు, ఉర్దూ భాష అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను మైనారిటీ యువత అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , సభ్యుడు మహమ్మద్ అక్రమ్, వక్ఫ్ బోర్డు సీఈఓ అబ్దుల్ ఖాదర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నిజాముద్దీన్, దూదేకుల, నూర్బాష ఫెడరేషన్ డైరెక్టర్ గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి....




## హెచ్ఐవీ, టీబీ రోగులకు నూరు శాతం స్క్రీనింగ్, మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమర్థవంతమైన వైద్య నిపుణులు, మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవీ, టీబీ రోగులకు నూరు శాతం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో పాటు, పరీక్షలు, చికిత్సలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గర్భిణులకు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని, పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి వెంటనే అవసరమైన చికిత్స, మందులు అందించాలని తెలిపారు. హెచ్ఐవీ బాధితుల భాగస్వాములకు కూడా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించాలని సూచించారు. హెచ్ఐవీ రోగులను గుర్తించడం, చికిత్స అందించడం వంటి అంశాల్లో వైద్య ఆరోగ్యశాఖ నూరు శాతం మెరుగైన ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు.హెచ్ఐవీ రోగులకు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా అందిస్తున్న మందులు ప్రతి రోగికి సకాలంలో చేరేలా వైద్య ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కుష్ఠు వ్యాధి బాధితులను కూడా గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య నిపుణులు, వసతులు, సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన అన్ని పరీక్షలను సకాలంలో నిర్వహించి, మందులు అందించాలని అన్నారు. ప్రసవ సమయాల్లో వాహనాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకుని, గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రులకు సురక్షితంగా తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత పరీక్షలు, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనే నమ్మకాన్ని గర్భిణుల్లో కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ శాతం ప్రసవాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రతి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని, తాగునీటి సదుపాయం, రోగులు కూర్చునేందుకు తగినన్ని కుర్చీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సెకండరీ ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత, పరిమాణం, పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఫిజియోథెరపీ కేంద్రాలు నూరు శాతం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సకాలంలో ఆసుపత్రులకు హాజరై రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది హాజరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఆకివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రైనేజీ సమస్యతో పాటు భీమవరం జిల్లా ఆసుపత్రిలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుని వైద్య ఆరోగ్యశాఖ సేవలపై సానుకూల ప్రజాభిప్రాయం మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి ముఖ్యమైన వైద్య విభాగాల్లో ఖాళీలు లేకుండా అవసరమైన నియామకాలు చేపట్టాలని, ఎక్కడైనా ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఆసుపత్రుల పనితీరు, వైద్య సేవల పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల్లో నూరు శాతం మెరుగైన ఫలితాలు సాధించేలా సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండి నిజాయితీతో పనిచేసే మెరుగైన సేవలు రోగులకు అందించాలని ఆమె అన్నారు. వచ్చేనెల మొదటి వారంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని అప్పటికల్లా అన్ని విభాగాల్లోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది మెరుగైన ఫలితాలు చూపించాలని ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిబాబు, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి సూర్యనారాయణ, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కీర్తి, వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సమగ్ర అభివద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 'కూటమి'ని గెలిపించాలి

## వైఎస్సార్‌సీపీపాలనలో విజయవాడ కార్పోరేషన్ దివాళా

## 4వ డివిజన్ ఫిల్మ్ కాలనీలో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** రాష్ట్ర సమగ్ర అభివద్ధికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రజలను కోరారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ ఫిల్మ్ కాలనీ రెండో రోడ్డు రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నగర పాలక సంస్థను గత వైఎస్సార్‌సీపీ పాలకులు ప్రణాళికాబద్ధంగా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, అవకతవకలకు పాల్పడడం వల్లే మున్సిపల్ కార్పోరేషన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందన్నారు. గతంలో విహార యాత్రలు, నిధుల దుర్వినియోగం పేరుతో ప్రజాధనాన్ని వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు వృధా చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నగర పాలక సంస్థ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో రాష్ట్రం, విజయవాడ నగర పాలక సంస్థ అభివద్ధి దిశగా దూసుకుపోతున్నాయన్నారు. కేంద్రంలో అనుకూలమైన ప్రభుత్వం ఉండటం వల్ల రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు అందుతున్నాయని చెప్పారు. నిత్యావసరాల్లో భాగమైన ఉల్లిపాయలను కేజీ రూ.35 సబ్సిడీ ధరకు అందిస్తూ ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వశీ తీసుకున్న చర్యలు కేంద్ర సహకారంతోనే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించగలగడం కూటమి ప్రభుత్వ సమర్థతకు నిదర్శనమని అన్నారు. జపాన్ దేశం తరహాలో సంక్షోభాల నుంచి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలపడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో డబుల్ ఇంజిన్ నుంచి ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వంగా స్థానిక సంస్థలు కూడా కూటమి ప్రభుత్వ అభ్యర్థులను గెలిపించడం ద్వారా సమగ్రాభివద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. మాజీ కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ విజయవాడ నగర సమగ్రాభివద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగా రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరపాలక సంస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, నగరాన్ని ఒక పురాతనమైన పల్లెటూరిలా మార్చేశారని విమర్శించారు. సరైన డ్రైనేజీలు, రోడ్లు నిర్మించకుండా స్వప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని ఆరోపించారు. ఆనాడు పార్లమెంట్ సభ్యుడు నగర అభివద్ధి కోసం నిధులు కేటాయించినప్పటికీ, కనీసం ఎస్టిమేట్లు కూడా తయారు చేయకుండా నిధులు వెనక్కివెళ్లేలా చేశారని మండిపడ్డారు. గతంలో వరదలు వచ్చినప్పుడు తుఫాను ముంపు నివారణకు సంబంధించిన డీపీఆర్ నివేదికను రూపొందించేందుకు కూడా నాటి పాలకులు అంగీకరించలేదని గుర్తుచేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఫిల్మ్‌కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కాలనీకి విచ్చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినందుకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు కాలనీ సంక్షేమ సంఘం తరపున, స్థానిక ప్రజల తరపున హృదయపూర్వక కతజ్ఞతలు తెలియజేశారు. కాలనీలో పార్కుల అభివద్ధి, పూర్తయిన అంతర్గత రోడ్ల నిర్మాణం వంటి అనేక పనులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సహాయ-సహకారాలు, ప్రత్యేక కషితోనే సాధ్యమయ్యాయని చెప్పారు. ఆయన చొరవ, పట్టుదల వల్లే ఫిల్మ్ కాలనీని ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) కాలనీగా తీర్చిదిద్దగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బచ్చులకూరి అజయ్‌కుమార్, నందిపాటి దేవానంద్, నర్రా శ్రీనివాసరావు, సీహెచ్ఎన్.ప్రసాద్, మూర్తి, యలమంచిలి రాజేష్, చెరుకూరి మల్లికార్జునరావు, గద్దె రమేష్, సిద్దుల వివేక్, పొట్లూరు రవీంద్ర, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు మనసు పెట్టి శ్రద్ధగా పనిచేయాలి







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మి, తో కలసి జిల్లాలో ఆర్ డి ఓ లు, డి ఎస్ పి లు మున్సిపల్ కమిషనర్లు, తాహసిల్దార్లు,ఎంపిడిఓ లు, పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పురపాలక సంఘాలు, జిల్లా పరిషత్ , గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం త్వరలో ఆదేశాలు ఇవ్వనున్న సందర్భంగా ,పశ్చిమగోదావరి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, పోలింగ్ సామాగ్రి పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు ముందుగా సిద్ధం చేసుకొని, తనిఖీ చేసుకోవాలన్నారు. జిల్లాలో నరసాపురం, ఆకివీడు , మున్సిపాలిటీలు, పాటు జిల్లా లో జడ్పిటి సి, ఎంపిటిసి, ఎలక్షన్ జరుగుతాయి, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటినుండి ఒక్కో ఎలక్షన్ కు 25 రోజులు వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుంది అన్నారు.పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఓ, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నిబంధనల మేరకు ఉన్నాయా లేదా అనే విషయాన్నీ చూడాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటె ఎన్నికల అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. ఎన్నికల మార్గదర్శకాలు గురించి త్వరగా అర్థం చేసుకునేలా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలు రూట్స్ మ్యాప్ లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎలక్షన్ నిర్వహించడం లో చిన్న పొరపాటు కూడా జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్, కౌంటింగ్, పోలింగ్ సామాగ్రి, నిల్వ, పంపిణీ కేంద్రాలలో కాంపౌండ్ వాల్, విద్యుత్, ఇంటర్నెట్ , భద్రత ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మి మాట్లాడుతూ ఎన్నికల ప్రవక్త నియమావళి లో సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహణకు భద్రత ఏర్పాట్లకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో భద్రతను మరింత పెంచుతామన్నారు. పోలింగ్ కేంద్రాలు పటిష్టంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్ కల్పశ్రీ,,అడిషనల్ ఎస్పీ విశ్వనాథ్ ,జిల్లా పంచాయతీ అధికారి, వై దోసిరెడ్డి, ఆర్డీవోలు, డిఎస్పీ లు,మున్సిపల్ కమిషనర్లు, తాహసిల్దార్లు,ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు




డి ఆర్ ఓ పి. గ్లోరియా

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టి ఇ టి) జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పి. గ్లోరియా సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ డి ఆర్ ఓ ఛాంబర్‌లో ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరగనున్న ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షకు జిల్లా లో 1,588 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. నరసాపురం స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, భీమవరం దంతులూరి నారాయణ రాజు కాలేజీ హరానమస్, లో ఉదయం 9 గంటల 30 నిమిషముల నుండి 12 గంటల వరకు, మరియు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషముల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు అన్నారు.పరీక్ష నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు, అభ్యర్థులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, వెలుతురు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షకు హాజరయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రశాంతమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలకు స్థల పరిశీలించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 8 నంది పత్రిక** రానున్న పురపాలక ఎన్నికల నేపథ్యంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేయనున్న రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ మరియు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ఆంధ్ర లయోలా కాలేజ్ ఆడిటోరియంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీఎంసీ అడిషనల్ కమిషనర్ జనరల్ మరియు ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ ఏ. రవీంద్రరావుతో కలిసి కేంద్రాల ఏర్పాట్ల స్థలంను సమీక్షించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరగనున్న 86 వార్డుల మరియు మేయర్ ఎన్నికల నేపథ్యంలో రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను స్థలం అనుగుణంగా ఉందా లేదా అని పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ముందుగా కేంద్రాల మ్యాప్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు మరియు ఇతర సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని సూచించారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే. ప్రభుదాస్, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఆర్ఎస్ఓ సీహెచ్. రత్నబాబు, పర్యవేక్షణ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.



# 'రణబాలి' ట్రైలర్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'రణబాలి' సినిమా దసరా కానుకగా థియేటర్లలోకి రానుంది. రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, టీజర్, ఫస్ట్ సాంగ్ సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి. ఇటీవల వచ్చిన డాక్యు సిరీస్ కూడా మంచి హైప్ తెచ్చి పెట్టింది. ఈ క్రమంలో తాజాగా మేకర్స్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. 3 నిమిషాల 47 సెకండ్ల నిడివితో వచ్చిన 'రణబాలి' ట్రైలర్ ఆకట్టుకుంటోంది. 1854 - 1878 మధ్య కాలంలో బ్రిటిష్ ఇండియాలో రాయలసీమ ప్రాంతంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇందులో శింగనమల బొబ్బిలి రణబాలిగా విజయ్ దేవరకొండ విశ్వరూపం చూపించారు.




# 'భారతీయుడు 3 పోస్టర్ విడుదల




విశ్వనటుడు కమల్ హాసన్, అగ్ర దర్శకుడు శంకర్ కాంబోలో వచ్చిన సినిమా 'ఇండియన్'. తెలుగులో 'భారతీయుడు' పేరుతో విడుదలైంది. 1996లో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించింది. దీనికి కొనసాగింపుగా 2024లో 'భారతీయుడు 2' (ఇండియన్ 2) సినిమా వచ్చింది. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం.. డిజాస్టర్ గా మారింది. దీంతో పార్ట్-3 ఉంటుందా లేదా? అనే దానిపై గత రెండేళ్లుగా సందిగ్ధత నెలకొంది. దీనికి తెర దించుతూ మేకర్స్ ఉన్నట్టుండి 'ఇండియన్ 3' సినిమాపై కీలక అప్డేట్ అందించారు. 'ఇండియన్ 3: వార్ మోడ్' అనే పేరుతో లైకా ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ గురువారం ఆసక్తికరమైన టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఇందులో ముగ్గురు గుర్రపు వ్యక్తులు స్వారీతో దుమ్మురేపుతూ దూసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. ''ఇండియన్-3 వార్ మోడ్‌లో పునరాగమనం మొదలవుతుంది.. ఏమాత్రం సహనం లేకుండా తిరిగి వస్తున్న సేనాపతి ఈసారి ఎవ్వరినీ ఉపేక్షించడు" అని పేర్కొన్నారు. ఈ సినిమా హిందీలో 'హిందుస్థాని 3', తెలుగులో ' భారతీయుడు 3 ' పేర్లతో వస్తుందని క్లారిటీ ఇచ్చారు. 'భారతీయుడు 2' సినిమాలో కమల్ హాసన్ తో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. వీరితో పాటుగా కాజల్ అగర్వాల్ కూడా 'భారతీయుడు 3' చిత్రంలో భాగమయ్యారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. 'ఇండియన్ 3: వార్ మోడ్' టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు కానీ, సినిమాని ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారనేది మేకర్స్ వెల్లడించలేదు.

## ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లిపోవాల్సిందే

# మరణానికి ముందు నానా పటేకర్? వ్యాఖ్యలు

ప్రముఖ సినీ నటుడు నానా పటేకర్ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలో ఆయనకు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఒకటి ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. తన అకాల మరణానికి కేవలం మూడు రోజుల ముందే గోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పటేకర్? మాట్లాడారు. ఆ సమయంలో తనదైన శైలిలో మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లిపోవాల్సిందే, రేపు నేను ఉంటానో లేదో నాకు తెలియదు. ఆ సమయం ప్రతి ఒక్కరి జీవితంలోనూ వస్తుంది. కానీ అది రాకముందే, 'నేను చేయాలనుకున్న పనిని చేయగలుగుతున్నానా? దాని కోసం ప్రయత్నం చేశానా?' అని మనం ఆలోచించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. అక్టోబర్ 4న గోవాలోని పనాజీ సమీపంలో ఉన్న డోనా పౌలాలో 'సమ్రాట్ క్లబ్ ఇంటర్నేషనల్' నిర్వహించిన కార్యక్రమంలో పటేకర్ ప్రసంగించారు. ఆ సందర్భంగా ఆయన తన స్నేహితుడు, గోవా మాజీ ముఖ్యమంత్రి దివంగత మనోహర్ పారికర్‌ను కూడా స్మరించుకున్నారు. పారికర్ తనకంటే చిన్నవాడైనప్పటికీ, ఒక గొప్ప ఆశయంతో జీవించిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఈ లోకాన్ని విడిచిపెట్టేలోపు ఎంతో సాధించాలంటే మనిషిలో బలమైన సంకల్పం ఉండాలని నానా పటేకర్ చెప్పారు. కార్యక్రమం అనంతరం, పటేకర్ స్థానిక బృందంతో కలిసి 'శమెల్' అనే సంప్రదాయ సంగీత వాయిద్యాన్ని వాయించడంతో పాటు, 'దేఖ్నీ' అనే స్థానిక నృత్య రీతిని కూడా ప్రదర్శించారు. మరోవైపు, నటుడు నానా పటేకర్ మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్రాల మంత్రులు విచారం వ్యక్తంచేశారు. నానా పటేకర్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్త చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్?లో పోస్టు పెట్టారు. తనదైన నటనాశైలితో తరతరాలు గుర్తుండిపోయే అద్భుతమైన పాత్రలను పటేకర్? ప్రేక్షకులకు అందించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. నటుడిగానే కాక తాను నమ్మిన విషయాన్ని నిర్భయంగా వ్యక్తపరిచేందుకు ఆయన ఏనాడూ సంకోచించలేదని, పటేకర్ సూటి అభిప్రాయాలకూ ప్రజల నుంచి ప్రశంసలు దక్కాయని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్? పోస్టులో రాసుకొచ్చారు.



# వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి గతంలో బాహుబలి కోసం కిలికి అనే ప్రత్యేక భాషను సృష్టించిన విషయం తెలిసిందే. సినిమాలోని కల్పిత ప్రపంచానికి తగ్గట్టుగా ఆ భాషను రూపొందించడం అప్పట్లో ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు వారణాసి కోసం కూడా అలాంటి ప్రయోగమే చేస్తున్నారనే వార్త సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. అయితే ఈ కొత్త భాష సినిమాలో ఏ సందర్భంలో వినిపించనుంది.? దాని వెనుక ఉన్న ప్రపంచం ఏమిటి.? మహేష్ బాబు పాత్రకు దీనికి ఉన్న సంబంధం ఏంటి.? అనే విషయాలు మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉన్నాయి. మొత్తానికి రాజమౌళి వారణాసిని సాధారణ అడ్వెంచర్ సినిమాగా కాకుండా, భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లేలా రూపొందిస్తున్నారనే అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, వరుసగా బయటకు వస్తున్న ఇలాంటి ఆసక్తికరమైన విషయాలు ప్రేక్షకుల్లో అంచనాలను భారీగా పెంచుతున్నాయి.






# పవన్ కల్యాణ్ నా చిన్ననాటి క్రష్: ఆనంది

తెలుగు, తమిళ చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆనంది.. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నప్పటి నుంచి తాను పవన్ కల్యాణ్‌కు పెద్ద అభిమానినని, ఆయనే తన క్రష్ అని ఆమె తన మనసులోని మాటను వెల్లడించారు. తన తాజా చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆనంది మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, మీకు ఇష్టమైన హీరో ఎవరు? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. "చిన్నప్పటి నుంచి నాకు పవన్ కల్యాణ్ గారంటే ఎంతో ఇష్టం. నిజం చెప్పాలంటే చిన్నతనం నుంచే ఆయనే నా క్రష్" అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ కల్యాణ్ సినిమా విడుదలవుతోందంటే చాలు, తమ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని ఆమె వ్యాఖ్యానించారు. వెండితెరపై ఆయన ప్రదర్శించే విలక్షణమైన మ్యానరిజమ్స్, స్టైల్‌ను తాను ఎంతగానో ఇష్టపడతానని తెలిపారు. నటిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తర్వాత కూడా పవన్‌పై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆనంది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

# 22 ఏళ్లకే పెళ్లి.. 'సూపర్' బ్యూటీ ఆయేషా టకియా ఇప్పుడు ఎక్కడుంది?



తెలుగులో నాగార్జున సరసన 'సూపర్', బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ సరసన 'వాంటెడ్' సినిమాలో నటించి ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ఆ క్యూట్ హీరోయిన్ ఆయేషా టకియా గుర్తుందా?బ్లాక్‌బస్టర్ సినిమాల తర్వాత ఆమె కెరీర్ మరో స్థాయికి వెళుతుందని అందరూ భావించారు. కానీ, ఉన్నట్టుండి ఆమె వెండితెరకు దూరమైంది. కెరీర్ అత్యున్నత స్థాయిలో ఉన్నప్పుడు స్టార్‌డమ్‌ను వదిలి, కుటుంబ జీవితాన్ని ఎంచుకున్న ఆయేషా టకియా ప్రస్తుత జీవితంపై ఓ ప్రత్యేక కథనం. చాలా చిన్న వయసులోనే మోడలింగ్‌తో కెరీర్ ప్రారంభించిన ఆయేషా, షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన 'ఐ యామ్ ఎ కంప్లాన్ గర్ల్' యాడ్‌తో దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. ఫల్గుణి పాఠక్ పాడిన "మేరీ చునార్ ఉడ్ ఉడ్ జాయే" మ్యూజిక్ వీడియోతో ఆమె యువతలో ఎంతో క్రేజ్ సంపాదించుకుంది. 2004లో 'టార్జాన్: ది వండర్ కార్' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, తొలి సినిమాకే ఫిలింఫేర్ ఉత్తమ నూతన నటి అవార్డును గెలుచుకుంది. ఆ తర్వాత వచ్చిన 'సోచా నా థా', నటనకు ప్రాధాన్యమున్న 'డోర్' వంటి చిత్రాలతో నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇక 2009లో ప్రభుదేవా దర్శకత్వంలో వచ్చిన 'వాంటెడ్' ఆమె కెరీర్‌లోనే అతిపెద్ద కమర్షియల్ హిట్‌గా నిలిచింది. కెరీర్ ఇలాంటి పీక్స్‌లో ఉన్నప్పుడే ఆయేషా తన జీవితంలో కీలక నిర్ణయం తీసుకుంది. 2009 మార్చి 1న, తన 22వ ఏట, ప్రముఖ రెస్టారెంట్ వ్యాపారి ఫర్హాన్ అజ్మీని వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత నటనకు పూర్తిగా గుడ్‌బై చెప్పి, తన కుటుంబ జీవితానికే పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించుకుంది. వారికి 2013లో కుమారుడు మైకేల్ జన్మించాడు. భర్త వ్యాపారంలో సహాయం చేస్తూ, జంతు సంరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆమె తన జీవితాన్ని గడుపుతోంది. అయితే, కొన్నేళ్ల తర్వాత ఆమె మరోసారి వార్తల్లో నిలిచింది, కానీ ఈసారి అందుకు కారణం సినిమాలు కాదు. 2017లో ఆమె ముఖంలో స్పష్టమైన మార్పులు కనిపించే కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమె పెదాలు, ముఖం లావుగా కనిపించడంతో, ప్లాస్టిక్ సర్జరీ లేదా బొటాక్స్ చేయించుకున్నారంటూ తీవ్రమైన ట్రోలింగ్ జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఆయేషా ఖండించింది. కొన్ని ఫోటోలను మార్ఫింగ్ చేశారని, ఈ ట్రోలింగ్‌ను తాను నవ్వుతూ ఎదుర్కొన్నానని ఆమె స్పష్టం చేసింది. అప్పటి నుంచి ఆయేషా దాదాపుగా బాలీవుడ్ వెలుగులకు, సోషల్ మీడియాకు దూరంగానే ఉంటోంది. తన ఇన్‌స్టాగ్రామ్‌లోని పోస్టులన్నింటినీ తొలగించి కేవలం ఒకే ఒక్క పోస్ట్‌ను ఉంచిందంటే ఆమె ఎంత ప్రైవసీ కోరుకుంటోందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం తన కుమారుడు, కుటుంబంతో కలిసి ముంబైలో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతోంది. ఒకప్పుడు స్టార్‌డమ్‌ను చూసి, ఆ తర్వాత వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యతనిస్తూ ఇండస్ట్రీకి దూరమైన నటీమణులలో ఆయేషా టకియా ఒకరిగా నిలిచిపోతుంది.



# అతనికి నేను ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com